ప్రజావీక్షణం
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ఎలువలతో కూడిన జీవన శైలిలో
స్ఫూర్తి కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400

ప్రజావీక్షణం
దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి
Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :197 10 బుధవారం, జూన్ 2026 పేజీలు : 12 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

ధాన్యం కొనుగోళ్లపై కేంద్రం తిరకాసు

- మరోమారు కేంద్రానికి లేఖ రాస్తా
- 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్క జొన్న కొనుగోలు
- హమాలీల కొరత కూడా సేకరణలో అడ్డంకి
- ధాన్యం సేకరణలో ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాధ్యతారహిత విమర్శలు
- మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టుకుపోతాయన్న ఎన్‌డీఎస్‌ఏ
- మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

2

హెచ్1 బి వీసాపై ట్రంప్‌కు షాక్

- లక్ష డాలర్ల ఫీజుపై కోర్టు కొట్టివేత

వాషింగ్టన్,జూన్9 (ప్రజా వీక్షణం)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు షాక్ తగిలింది. హెచ్1బీ వీసాల కోసం ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదించిన లక్ష డాలర్ల సుమారు రూ. 85 లక్షలకు పైగా భారీ ఫీజును అమెరికా ఫెడరల్ న్యాయస్థానం కొట్టేసింది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం పూర్తిగా చట్ట విరుద్ధమని బోస్టన్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి లియో సొరొకిన్ సోమవారం తీర్పు వెలువరించారు.విదేశాల్లో ఉంటూ అమెరికా తాత్కాలిక వలస వీసా హెచ్1బీకి ఎంపికైన వారు ఈ భారీ మొత్తాన్ని చెల్లించాలని గత సెప్టెంబరులో ట్రంప్ ప్రభుత్వం నిబంధన తీసుకురాగా..

వివరాలు 2లో

దుబాయ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- తెలంగాణకు చెందిన ముగ్గురు కార్మికుల దుర్మరణం

హైదరాబాద్,జూన్ 9 (ప్రజా వీక్షణం)

దుబాయ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మినీ బస్సు, ట్రక్కు ఢీ కొన్న ఘటనలో తెలంగాణకు చెందిన ముగ్గురు కార్మికులతో పాటు మరో నలుగురు దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే..దుబాయ్‌లోని అత్యంత రద్దీగా ఉండే ఎమిరేట్స్ రోడ్డుపై సోమవారం వేగంగా వస్తున్న మినీబస్సు ట్రక్కును ఢీకొనడంతో ఏడుగురు మృతి చెందగా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను పోలీసులు హాస్పిటల్‌కు తరలించారు. మృతులను జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి మండలానికి చెందిన అబ్దుల్ రఫీక్, కొడిమ్యాల మండ లానికి చెందిన సయ్యద్ సలీం, మల్యాల మండలానికి చెందిన గజుల తిరుపతిగా గుర్తించారు.

వివరాలు 2లో

ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తున్నాం

- ఓధనిక రాష్ట్రాన్ని అప్పులకుప్ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని బిఆర్ఎస్ ఆలోచించలేదు - ఇచ్చిన హామీ మేరకు ఇప్పటి వరకు 76వేల ప్రభుత్వ ఉద్యోగాల కల్పన
- తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరలకు కొంటున్న ఘనత మాదే- జనగామ జిల్లా పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

జనగామ,జూన్ 9 (ప్రజా వీక్షణం)

ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర మంత్రివర్గం 18 గంటలు పనిచేస్తుంటే.. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఏదో ఒక అభాండం వేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే అంతా ఖాళీ చేసిపోయారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని దోపిడీ చేశారన్నారు. పేదలకు చెందాల్సిన సొమ్మును బీఆర్ఎస్ దోచుకుందని ఆరోపించారు. మంగళవారం నాడు జిల్లాలోని చిల్పూర్ మండలం పల్లగుట్టలో పర్యటించిన భట్టి.. 33/11కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

వివరాలు 2లో

మహిళలు దుగుతుంటే ఓర్వలేని బిఆర్ఎస్

- ఫ్రీ బస్సు తీసుకొస్తే కళ్లల్లో నిప్పులు పోసుకున్నారు

మంత్రి సీతక్క ఘాటు విమర్శలు

హైదరాబాద్,జూన్9 (ప్రజా వీక్షణం)

మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని కాంగ్రెస్ సర్కార్ కోరుకుంటే బీఆర్ఎస్ ఏడుస్తోందని మంత్రి సీతక్క విమర్శించారు. మహిళలు ఎదిగితే బీఆర్ఎస్ ఓర్వలేకపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల కోసం ఫ్రీ బస్ స్కీమ్ తీసుకొస్తే కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని బీఆర్ఎస్ పై ఫైర్ అయ్యారు.

వివరాలు 2లో

మహిళా సాధికారతకు మరో అడుగు

- మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ
- ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు పెద్దపీట
- వారిని కోటీశ్వరులను చేసే పనిలో వెనకడుగు లేదు
- మహిళల స్ఫూర్తితోనే తమ ప్రజాపాలన సాగుతోంది
- వారి దెబ్బకే కొందరు ఫ్లామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు
- కెసిఆర్ హయాంలో మంత్రి పదవులు కూడా ఇవ్వలేదు
- బిజెపి కనీసం మహిళకు అధ్యక్ష పదవి ఇవ్వలేదు
- పరేడ్ గ్రౌండ్స్ సభలో సిఎం రేవంత్ రెడ్డి

2 లో

పదేళ్ల బిఆర్ఎస్‌లో అభివృద్ధి శూన్యం

- పేదల ఆశలు నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం
- అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన పొంగులేటి

2

సింగరేణిని కాపాడాల్సింది ప్రభుత్వమే

- ప్రభుత్వమే దోచుకుంటూ పోతే ఎలా
- బొగ్గు నిల్వలను మంత్రి శ్రీధర్ బాబు చూపించాలి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్

హైదరాబాద్,జూన్9 (ప్రజా వీక్షణం)

సింగరేణి సంస్థ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ మండిపడ్డారు. సింగరేణి సంస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు. కానీ ఆ సంస్థను ప్రభుత్వమే దోచుకుంటుందని విమర్శించారు.

వివరాలు 2లో

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

- మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు

భువనగిరి,జూన్ 9 (ప్రజా వీక్షణం)

తెలంగాణలో ధాన్యం కొనుగోలు వ్యవహారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భువనగిరి మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ధాన్యం దిగుబడుల అంచనాలను రూపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, కేంద్రానికి సరైన ఇండెంట్ పంపలేకపోయిందని ఆరోపించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్రం నిర్వహించదని, రాష్ట్రాలు కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రమే రీయింబర్స్‌మెంట్ ఇస్తుందని స్పష్టంచేశారు.

వివరాలు 2లో

ప్రజావీక్షణం
దినపత్రిక

మహిళా సాధికారతకు మరో అడుగు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,జూన్9 (ప్రజా వీక్షణం)

మహిళా సాధికారతకు తమ సర్కార్ మరో కీలక అడుగు వేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం.. మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేస్తున్నామని ఉద్ఘాటించారు. మహిళా శక్తి పథకం కింద 553 బస్సులు పంపిణీ చేశామని వ్యాఖ్యానించారు. మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బస్సులను సీఎం ప్రారంభించి ప్రసంగించారు. దేశానికి తొలి మహిళా రాష్ట్రపతిని అందించింది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బీజేపీ అధ్యక్ష పదవిని ఒక్కసారైనా మహిళకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలోని తొలి ఐదేళ్లలో ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదవులు ఇచ్చామని ప్రస్తావించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. మహిళా సంఘాల్లో 67 లక్షల మంది ఆడబిడ్డలు ఉన్నారని తెలిపారు. ఆడబిడ్డలతో పెట్టుకుంటే అధికారంలో ఉంటారా? అని ప్రశ్నించారు. తమ అక్కలు పెట్టిన వాతలతోనే కొందరు ఫామ్‌హౌస్‌లో పండుకున్నారని విమర్శించారు. ఉచిత బస్సుతో స్కూళ్లలో ఆడపిల్లల డ్రాపౌట్స్ తగ్గాయని అన్నారు. ఉచిత బస్సు పథకం కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. కడుపు నిండా విషం పెట్టుకుని ఉచిత బస్సు పథకం ఆపాలని కొంతమంది చూశారని ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టి రోడ్డుపైకి పంపారని సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహించారు. 27 వేల స్కూళ్ల నిర్వహణ బాధ్యత కూడా ఆడబిడ్డలకు అప్పగించామని తెలిపారు. మిడ్ డే మీల్ పథకం సరుకులు కూడా మహిళలే సరఫరా చేస్తున్నారని వెల్లడించారు. పెట్రోల్ బంకుల నిర్వహణ అప్పగించడంతో లక్షలు సంపాదిస్తున్నారని చెప్పుకొచ్చారు. 8 వేల స్త్రీ శక్తి భవనాలు ఒకేసారి పూర్తిచేస్తామని అన్నారు. కార్పొరేట్ ఆఫీస్‌ల కంటే మిన్నగా స్త్రీ శక్తి భవనాలు ఉంటాయని వివరించారు. హైటెక్ సిటీ దగ్గర మహిళలకు రూ.1000 కోట్ల భూమి కేటాయించామని ప్రస్తావించారు. 106 స్టాల్స్‌తో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో మాల్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మారుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. దళారులు, దోపిడీదారులకు తమ ప్రభుత్వంలో చోటులేదని స్పష్టం చేశారు. 2034 వరకు ప్రజాప్రభుత్వం కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆడబిడ్డలకు అండగా ఉండే బాధ్యత తమదని తెలిపారు. ఎవరెన్నీ కుట్రలు చేసినా మహిళా సంఘాలను ఆదుకుంటున్నామని చెప్పుకొచ్చారు. రూ.60 వేల కోట్ల రుణాలతో ఆర్థికంగా నిలబెడుతున్నామని తెలిపారు. ఆడబిడ్డలు సంతోషంగా ఉండాలని మంచి చీరలు ఇస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన చీరలను ఎవరైనా కట్టుకున్నారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డల సంక్షేమానికి అన్నివేళలా కృషిచేస్తామని తెలిపారు. పంట మార్పిడి విషయంలో మహిళలు చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.మన సంస్కృతి, సంప్రదాయల్లో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు గుర్తింపు ఉంటుంది. మహిళలకు ఇవ్వాల్సిన రూ.4వేల కోట్ల సున్నా వడ్డీ నగదును గత ప్రభుత్వం చెల్లించలేదు. మహిళలతో పెట్టుకున్న ఎవరైనా అధికారంలో ఉంటారా? మహిళలతో పెట్టుకున్నందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయింది. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆర్టీసీకి రూ.10,500 కోట్లు చెల్లించాం' అన్నారు. అందరికంటే ముందుంటామని మహిళలు నిరూపిస్తున్నారు. వ్యవసాయానికి ప్రాణవాయువు ఆడబిడ్డలు. ఆడబిడ్డ పుడితే.. మహాలక్ష్మి వచ్చిందని సంతోషపడే సంస్కృతి మనది. మన సంస్కృతి, సంప్రదాయాల్లో మహిళలకు ప్రత్యేక గుర్తిపు ఉంది. మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుంది. మహిళలను స్ఫూర్తిగా తీసుకొని మేం పరిపాలన చేస్తున్నాం. అమెరికాలో మహిళలకు ఓటు హక్కు వచ్చేందుకు వందల ఏళ్లు పట్టింది. భారత్‌కు స్వాతంత్ర్యం రాగానే మహిళలకు ఓటు హక్కు ఇచ్చిన ఘనత నెహ్రూకే దక్కుతుందని రేవంత్ అన్నారు. స్థానిక ఎన్నికల్లో మహిళలకు రాజీవ్‌గాంధీ రిజర్వేషన్లు ఇచ్చారు. సోనియా గాంధీ 2013లో చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు ప్రవేశపెట్టారు. అంబానీ, ఆదానీలకు పోటీగా పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్‌ను రాష్ట్ర మహిళలు నిర్వహిస్తున్నారు. త్వరలోనే మహిళా శక్తి భవనాలు నిర్మిస్తామని అన్నారు.

పదేళ్ల బిఆర్ఎస్‌లో అభివృద్ధి శూన్యం

మొదటిపేజీ తరువాయి

భద్రాద్రి కొత్తగూడెం,జూన్9 (ప్రజా వీక్షణం)

గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదవాడి ఆశలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామని, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ , డైట్ ఛార్జీల పెంపు వంటి నిర్ణయాలతో ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదవాడి ఆత్మగౌరవం కోసం రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, అందులో కేవలం అశ్వారావుపేట నియోజకవర్గానికే నాలుగు వేల ఇళ్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. చివరి పేదవాడి వరకూ లబ్ధి చేకూరుస్తామని చెప్తూ, భూమి లేని పేద ఆడబిడ్డల కోసం ఐదెకరాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. నాడు కేవలం పింక్ కలర్ పార్టీ వారికి మాత్రమే అందిన లబ్ధి, నేడు ప్రతి పేదవాడికి చేరుతోందని విమర్శించారు. విద్యా వ్యవస్థలో మార్పుల గురించి ప్రస్తావిస్తూ అశ్వారావుపేటలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఇక్కడ కులమతాలకు, పేద ధనిక తారతమ్యం లేకుండా సుమారు 2300 మంది విద్యార్థులు చదువుకుంటారని చెప్పారు. దీనితో పాటు త్వరలోనే ఇక్కడ అడ్వాన్స్‌డ్ టెక్నికల్ సెంటర్‌ను కూడా తీసుకురానున్నట్లు ప్రకటించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అశ్వారావుపేటకు వంద పడకల ఆసుపత్రిని, నర్సింగ్ కాలేజీని మంజూరు చేసినట్లు మంత్రి గుర్తుచేశారు. స్థానికంగా కొమురం భీమ్ అర్బన్ పార్క్ ప్రారంభం, పూసుకుంట కొండ రెడ్ల కోసం నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ పేదవాడి ప్రభుత్వమని, భవిష్యత్తులో ప్రజలందరి ఆకాంక్షలను నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు , పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై కేంద్రం తిరకాసు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,జూన్9 (ప్రజా వీక్షణం)

తెలంగాణ రాష్ట్రంలోని వడ్లకు ఇతర రాష్ట్రాల్లో డిమాండ్ లేదని పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందుకే ఈ వడ్లను కేంద్రం కొనుగోలు చేయడానికి సుముఖంగా లేదన్నారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో పండించిన 75 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయాలని మరోసారి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి లేఖ రాస్తానని ఆయన స్పష్టం చేశారు.ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల ప్రోక్యూర్‌మెంట్ వచ్చే అవకాశం ఉందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇంకా పంట సాగవుతుందని చెప్పారు. ప్రతిపక్షాలు చెప్పేవన్నీ ఆబద్ధాలేనని పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ కార్యాలయం నుంచి నేరుగా ఆన్‌లైన్‌లో రైతులు, మహిళా సంఘాల అకౌంట్‌లో నగదు వేస్తున్నామని చెప్పారు. మహిళ సంఘాలకు కేంద్ర ప్రభుత్వం నిధుల నుంచి రూ.170 కోట్లు చెల్లించామని వివరించారు.8 లక్షల మేట్రిక్ టన్నుల మొక్క జొన్న కూడా కొనుగోలు చేశామని తెలిపారు. క్వింటాకు రూ.1000 నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత బాధ్యతగా కొనుగోలు చేయలేదని చెప్పారు. భవిషత్తులో పాడి ప్రోక్యూర్‌మెంట్‌లో ఏ విధంగా పోవాలని దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయని వివరించారు. రాష్ట్రంలో హమాలీల సమస్య అధికంగా ఉందన్నారు.తెలంగాణలో ప్రస్తుతం ఉన్న స్టోరేజ్ సరిపోవడం లేదన్నారు. బుధవారం మేడిగడ్డలో మూడు బ్యారేజీల టెస్టింగ్ పక్రియపై సమీక్ష చేస్తామని చెప్పారు. ఈ మూడు బ్యారేజిల్లో నీళ్లు నింపొద్దని ఇప్పటికే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్ఏ చెప్పిందని గుర్తు చేశారు. మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టుకుపోతాయని ఎన్‌డీఎస్ఏ స్పష్టం చేసిందన్నారు. దేశంలోనే రికార్డ్ స్థాయిలో తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెంగాణలో ఎక్కువ ధాన్యం ఉత్పత్తి అయ్యిందని.. యాసంగిలో రికార్డ్ స్థాయిలో ధాన్యం కొన్నామని చెప్పారు. రబీ, ఖరీఫ్ సీజన్ కలిపి 147 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని.. ఇన్ని టన్నుల ధాన్యం సేకరణ దేశంలోనే రికార్డ్ అని తెలిపారు. వడ్ల కొనుగోళ్లకు సంబంధించి రూ.35,077 కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని.. రైతులకు ఇబ్బంది లేకుండా స్థానికంగా ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 52 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ టార్గెట్ పెట్టిందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 75 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించిందని తెలిపారు. తెలంగాణ పొరుగు రాష్ట్రం ఏపీలో 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు మాత్రమే జరిగిందని పేర్కొన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే వరిలో 61 శాతం తెలంగాణలోనే అవుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ద్వారా మహిళా సంఘాలు, పీఏసీలను బలపరుస్తున్నామన్నారు. మహిళా సంఘాల ద్వారా 53 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయించామని.. రూ.171 కోట్లు మహిళా సంఘాలకు ఇచ్చామన్నారు. పీఏసీల ద్వారా 90 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ ధాన్యం కొనుగోలుపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని దుష్ప్రచారం చేస్తున్నాయని ఫైర్ అయ్యారు. ధాన్యం కొనుగోళ్లపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీరుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్‌రెడ్డి బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలో ఏ బీజేపీ పాలిత రాష్ట్రంలోనూ.. తెలంగాణలో సేకరించినంతా ధాన్యం సేకరించలేదని తెలిపారు. అలాంటి బీజేపీ నేతలు ఇక్కడ యాత్రలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రతిపక్షాలు చెప్పేవి అన్ని అబద్ధాలేనని మండిపడ్డారు. ధాన్యం విషయంపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని పదిసార్లు కలిశామని తెలిపారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని కోరామని.. కానీ కేంద్రం ఎందుకు కొనుగోలు చేయట్లేదని ప్రశ్నించారు. రైతులపై బీజేపీ వైఖరి స్పష్టం అవుతోందని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా బాధ్యతగా ధాన్యం కొనుగోలు చేయలేదని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. భవిషత్తులో పాడి ప్రోక్యూర్‌మెంట్‌లో ఏ విధంగా పోవాలనే అంశంపై.. దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో హమాలీల సమస్య ఎక్కువగా ఉందని ప్రస్తావించారు. మోస్ట్ అడ్వాన్స్ మోడరైజేషన్ సిస్టం తేవాలని తాము నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. తెలంగాణలో ఇప్పుడు ఉన్న స్టోరేజ్ సరిపోవట్లేదని తెలిపారు.

సింగరేణిని కాపాడాల్సింది ప్రభుత్వమే

మొదటిపేజీ తరువాయి

మంగళవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. జూన్ 5వ తేదీన 26 లక్షల 28 వేల మెట్రిక్ టన్నులు బొగ్గు ఉందని సింగరేణి అధికారులు వెల్లడించారని ఆయన వివరించారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు చెబుతున్నారని పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11.00 గంటలకు ఆ బొగ్గు నిల్వలను చూపించాలని మంత్రి శ్రీధర్ బాబును.. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. 3 లక్షలకు పైగా బొగ్గు నిల్వ ఉందన్నారని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తాను, మంత్రి శ్రీధర్ బాబు.. ఇద్దరమే అక్కడికి వెళ్తామన్నారు. బొగ్గు నిల్వ లేకపోతే తప్పు చేశామని ప్రభుత్వం ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా సింగరేణి విషయంలో జోక్యం చేసుకోలేదని గుర్తు చేశారు. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత సింగరేణిలో ఆయన వేలు పెట్టారని స్పష్టం చేశారు. రెండు, మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వలేని పరిస్థితి సింగరేణిలో నెలకొందన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎందుకు మాట్లాడలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. సింగరేణిలో 26 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గుపై సీబీసీఐడీతో విచారణ జరిపేలా ఆదేశించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. రూ.4 వేల కోట్ల ఓవర్ డ్రాఫ్ట్ ఎందుకు తీసుకున్నారో చెప్పాలని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. దీనిపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డితోపాటు బండి సంజయ్ కూడా బాధ్యత వహించాల్సి ఉందన్నారు.గతంలో సింగరేణిలో 20 వేల ఉద్యోగాలు ఉండే.. కేసీఆర్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత కారుణ్య నియామకాలు కింద 16 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారని వివరించారు. దీంతో ఆ సంస్థలోని 36 వేల మంది ఉద్యోగులు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. బొగ్గు లేకుండా ఎందుకు ఆదాయపు పన్ను కట్టారో చెప్పాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.

ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని దోపిడీ చేశారన్నారు. పేదలకు చెందాల్సిన సొమ్మును బీఆర్ఎస్ దోచుకుందని ఆరోపించారు. మంగళవారం నాడు జిల్లాలోని చిల్పూర్ మండలం పల్లగుట్టలో పర్యటించిన భట్టి.. 33/11కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు సన్నబియ్యం ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి, సంక్షేమం ఆపడం లేదని డిప్యూటీ సీఎం వెల్లడించారు. 76 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కేంద్ర ప్రభుత్వం వడ్లను ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. కార్పోరేట్ శక్తుల దయాదక్షిణ్యాల కోసం రైతులు ఎదురు చూసేలా కేంద్రం చేస్తోందని విమర్శించారు. ఏ రాష్ట్రంలోనూ వడ్ల కొనుగోళ్లు జరగడం లేదన్నారు. తాము మొక్కజొన్నలు కూడా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఉచిత విద్యుత్ ఇచ్చింది కానీ డిస్కమ్‌లకు డబ్బులు చెల్లించలేదన్నారు. కానీ ఇప్పుడు డిస్కమ్‌లకు డబ్బులు చెల్లిస్తున్నామని అన్నారు. ఎన్నికల సందర్భంగా నేను, సీఎం ఇక్కడి ప్రజలకు హామీలు ఇచ్చాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం' అని భట్టి తెలిపారు. దేవాదుల ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్టు పనులు త్వరలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు.. తడిసిన ధాన్యాన్ని కూడా కొంటున్నామన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఒకప్పుడు వలసల ప్రాంతమని.. కానీ ఇప్పుడు అభివృద్ధి జరుగుతోందన్నారు. రఘునాథపల్లిలో 230ఐ÷ఎ సబ్ స్టేషన్ ఏర్పాటును పరిశీలిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తడిచిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. 72 లక్షల టన్నుల ధాన్యం సేకరించి రూ.14వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం ఎందుకు కొనుగోలు చేయట్లేదు? రాష్ట్రం సేకరించిన మొక్కజొన్నను కూడా కేంద్రం కొనుగోలు చేయాలి. 30 లక్షల పంపుసెట్ల విద్యుత్తు బిల్లులు రూ.14వేల కోట్లు డిస్కమ్‌లకు చెల్లిస్తున్నాం. 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు రూ.5వేల కోట్లు చెల్లిస్తున్నాం. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గతంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలుచేస్తున్నాం. దేవాదుల ప్రాజెక్టును గత ప్రభుత్వం గాలికొదిలేసింది. దేవాదులకు నిధులు మంజూరుతో పనులు వేగంగా సాగుతున్నందున ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేస్తాం. రైతులకు రూ.22వేల కోట్ల రుణమాఫీ చేశాం అని వివరించారు.

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

మొదటిపేజీ తరువాయి

దేశవ్యాప్త ధాన్యం సేకరణలో దాదాపు 50 శాతం తెలంగాణ నుంచే జరిగినప్పటికీ కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. రైతుల సమస్యలను పక్కనబెట్టి, వాస్తవాలను దాచిపెడుతూ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. ఇదే క్రమంలో పాలమూరు?రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మూసి ప్రక్షాళన ప్రాజెక్టులు సీఎం రేవంత్ రెడ్డికి 'ఏటీఎం'లుగా మారాయని రాంచందర్ రావు సంచలన ఆరోపణలు చేశారు. తాము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని, కేవలం 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుకే తమ అభ్యంతరమని స్పష్టంచేశారు.కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని, అలాగే కాళేశ్వరం అవినీతి అంశంలో కేసీఆర్‌ను కాపాడేందుకే ప్రభుత్వం కాలయాపన చేస్తోందని రాంచందర్ రావు ఆరోపించారు.

మహిళలు ఎదుగుతుంటే ఓర్వలేని బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ ప్రభుత్వం మహిళా శక్తి సభ నిర్వహించింది. మంత్రి సీతక్క ఈ సభకు హాజరై ప్రసగించారు. రాష్ట్రంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు రూ.61 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని తెలిపారు. రూ.2 వేల కోట్ల వడ్డీ డబ్బులను ప్రభుత్వమే చెల్లింస్తుదని చెప్పారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఉపాధి కల్పిస్తున్నామన్నారు. మూడు వేలకు పైగా మహిళా సంఘాలకు ఐకేపీ సెంటర్లు ఇచ్చామని.. వీటి ద్వారా ఆడబిడ్డలకు గతేడాది రూ.159 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో చదువుకోని 12 లక్షల మంది మహిళలకు చదువు చెప్పిస్తున్నామన్నారు. 60 ఏళ్లు దాటిన మహిళలను కూడా మహిళా సంఘాల్లో చేర్చుతున్నామని తెలిపారు. గ్రామీణ మహిళలు స్వయంగా తయారు చేసే ఉత్పత్తులను ప్రపంచానికి చూపిస్తున్నామని అన్నారు.

దుబాయ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి

గాయపడిన వారిలో హైదరాబాద్ నగరానికి చెందిన మహమ్మద్ సయీద్ కూడా ఉన్నాడు. వీరందరూ షార్జా కేంద్రంగా పని చేస్తున్న అల్యూమినియం గ్లాస్, డోర్ ఫ్రేమ్ పరిశ్రమలో పనిచేస్తున్నారు. బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా వ్యవహరించడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న భారత కాన్సులేట్ అధికారులు బాధితులను పరామర్శించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఐదో విడత భూముల రీ సర్వే ప్రక్రియ సమర్ధంగా నిర్వహించాలి

- ఏపీ భూపరిపాలన ముఖ్య కమీషనర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి

బాపట్ల : జూన్ 9 (ప్రజా వీక్షణం)

ప్రభుత్వం చేపట్టిన ఐదో విడత భూముల రీ సర్వే ప్రక్రియ సమర్ధంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ భూపరిపాలన ముఖ్య కమీషనర్,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు.భూముల రీ సర్వే ప్రక్రియపై రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సిసిఎల్ఏ కార్యదర్శి జయలక్ష్మి మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు.బాపట్ల జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్.వి.వినోద్ కుమార్ హాజరయ్యారు.రాష్ట్ర వ్యాప్తంగా ఐదవ విడత భూముల రీ సర్వే ప్రక్రియలో ఎంపిక చేసిన గ్రామాలన్నీ పూర్తి చేయాలని జయలక్ష్మి చెప్పారు.బాపట్ల జిల్లాలో ఐదవ విడతలో 28 గ్రామాలు ఎంపిక చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్.వినోద్ కుమార్ సిసిఎల్ఏ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లారు.మొత్తం మీద ఐదో విడతలో 48,627 మందికి సంబంధించిన భూములకు రీ సర్వే చేయాల్సి ఉందన్నారు.ఈ ప్రక్రియ నిర్ధేశించిన గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట,డీఆర్ఓ జీ.గంగాధర్ గౌడ్,సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతను మెరుగుపరచడంలో సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

- మునిసిపల్ కమీషనర్ ఎం.హాసిని

బాపట్ల : జూన్ 9 (ప్రజా వీక్షణం)

పట్టణ పరిశుభ్రతను మెరుగుపరచడంలో సిబ్బంది సమన్వయంతో పని చేయాలని బాపట్ల మునిసిపల్ కమీషనర్ మామిళ్లపల్లి హాసిని సూచించారు.మంగళవారం తెల్లవారుజాము నుంచే కమీషనర్ హాసిని పట్టణ పరిధిలో పర్యటించారు.పట్టణంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించిన ఆమె పారిశుద్ధ్య కార్మికులతో నేరుగా మాట్లాడి రోజు వారి వార్డులలో నిర్వహించే పారిశుద్ధ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా నిరంతరం అప్రమత్తంగా పని చేయాలని సంబంధిత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రతి వార్డులో శుభ్రత పనులు మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని,ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని అన్నారు.వారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ సీ.హెచ్.కరుణ ఉన్నారు.

మునిసిపల్ కమీషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు

బాపట్ల : జూన్ 9 (ప్రజా వీక్షణం)

బాపట్ల మునిసిపల్ కమీషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మామిళ్లపల్లి హాసిని ను తెలుగుదేశం పార్టీ బాపట్ల అధ్యక్షులు మందపాటి ఆంద్రేయ,టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గోపికృష్ణ,టీడీపీ సీనియర్ నాయకులు,రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల మాజీ అధ్యక్షులు,రోటరీ రీజినల్ చైర్మన్ జిట్టా శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి,శుభాకాంక్షలు తెలియజేశారు.

అధికారులు మారిన సమాచారం హక్కు చట్టం బోర్డులో పేరు మారదు

దేవరకద్ర జూన్ 9 ప్రజావి క్షణం

దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అధికారులు మారిన కూడా ఇంకా సమాచార హ క్కు చట్టం బోర్డులో పేరు మారలేదు. నూతన తాసిల్దార్ వచ్చి నెల రోజులు అవుతున్నా కూడా అధికారులు బోర్డులో ఇంకా పేరు నమోదు కాలేదు. వీర గ్రామం నుంచి వచ్చే రైతులు గాని ప్రజలు గాని సమాచార హ క్కు చట్టం బోర్డులో అధికారుల పేర్లు లేకపోవడం వల్ల ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే సమాచార హక్కు చట్టం బోర్డులో వచ్చిన అధికారుల పేర్లు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



వైఎస్సార్ సీపి విస్తృత స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం

- కుక్కలు మొరుగుతాయి... వాటిని పట్టించుకోవద్దు
- మట్టిమాఫియా అరాచకాలు రోజురోజుకు హెచ్చుమీరుతున్నాయి
- నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతి రాజకీయాలకు ప్రజలే బుద్ధి చెబుతారు
- వైఎస్ఆర్ సీపి నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు

తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 9

(ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో మట్టిమాపియా అరాచకాలు రోజు రోజుకు హెచ్చుమీరుతున్నాయని, అవి నీతి రాజకీయాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వైఎస్ఆర్ సీపి నియోజక వర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు ఆరోపించారు. చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్డి రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం నియోజక వర్గ వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని స్థానిక గమిని ఫంక్షన్ హాల్లో మంగళవారం ఘనంగా నిర్వ హించారు. తొలుత మెయిన్ రోడ్డుపై నల్ల బెలూన్లు గాల్లో ఎగరేసి నిరసన తెలిపారు. అనంతరం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమా వేశంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లయినా పరిపాలనలో పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వం అమలుచేస్తున్న విధానాలు, వైఫల్యాలపై చర్చించారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్ల పాలనలో ప్రజలను పూర్తిగా మోసం చేసి వెన్నుపోటు పొడిచిందని ఆరోపిం చారు. కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసి పూర్తిగా మోసపోయామని ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు. ప్రజలకు నిజాలు, వాస్తవాలు తెలియజేసేందుకే వెన్నుపోటుకు రెండేళ్లు పేరుతో నిరసన కార్యక్రమలు చెప్పట్టామన్నారు. కూటమి ప్రభుత్వ అరాచకాలు , వైఫల్యాలను కార్యకర్తల ద్వారా ప్రజలోకి తీసుకెళ్తామని తెలిపారు. కుక్కలు మొరుగుతాయని, వాటిని పట్టించుకోకుండా పార్టీ శ్రేణులు తమ లక్ష్య సాధన దిశగా ముందుకు సాగా లని పిలుపు నిచ్చారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో మట్టి మాఫియా అరాచకాలు రోజురోజుకి పెచ్చు మిరుతున్నాయని మండిపడ్డారు. తాడేపల్లిగూడెంలో జరుగుతున్న అవినీతి రాజకీయాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రశ్నిస్తుందని చెప్పారు. అక్క చెల్లెమ్మలు, రైతులు, యువత సంక్షేమం కోసం ప్రజల తరపున తమ పార్టీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసు కుంటూ ప్రజా పాలన అందించాలని, ప్రత్యర్థులపై బురద జల్లే రాజ కీయాలకు పాల్పడవద్దని హితవు పలికారు. స్పోర్ట్స్ కోటా నియామకాల విషయంలోనిరుద్యోగులకు అన్యాయం చేసి వారి కడుపు కొట్టారని, బ్రిడ్జ్ క్రీడాకారులకు డీఎస్సీ పోస్టింగులు ఇవ్వడంపై ప్రజల్లో ఆందోళన నెలకొందని చెప్పారు. రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై వైస్సార్సీపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల శ్రీనివాసరావు, నాగు, బలు సులరావు, మాకా సతీష్, చిట్టూరి బాపన్న, దారపురెడ్డి శ్రీనివాసరావు, తానేటి అజయ్, కైగాల శ్రీనివాస్ ,కలిశెట్టి తాతారావు, రాజా త్రినాథ్, వింజమూరి శ్రీనివాస్, మండా పద్మావతి, సంపతరావు కృష్ణారావు, కాకర్ల శ్రీనివాస్ తోపాటు నియోజక వర్గంలోని అన్ని గ్రామాలు, వార్డుల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

సిరికొండ నుంచి భారీగా కాంగ్రెస్ నాయకుల ఖానాపూర్ పయనం

ఆదిలాబాద్ జిల్లా, జూన్ 9: (ప్రజా వీక్షణం)

ఖానాపూర్ ఎమ్మెల్యే మరియు నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుల ఆదేశాల మేరకు ఖానాపూర్‌లో నిర్వహించనున్న బూత్ లెవల్ ఏజెంట్ (బిఎల్ఏ-2) సమావేశానికి సిరికొండ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఖానాపూర్‌కు బయలుదేరారు.ఈ సమావేశంలో బూత్ స్థాయి పార్టీ నిర్మాణం, ఓటరు జాబితాల పరిశీలన, పార్టీ కార్యక్రమాల సమర్థవంతమైన అమలు, రానున్న ఎన్నికలకు సంబంధించి కార్యాచరణపై చర్చించనున్నట్లు నాయకులు తెలిపారు.సమావేశానికి హాజరుకానున్న వారిలో సిరికొండ మండల నాయకులు కంచం లక్ష్మన్, ఏఎంసి డైరెక్టర్ చవాన్ ప్రకాష్, ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు పెందూర్ మహేందర్, కొట్నాక్ జంగు, గెడం శివాజీ, కంబ్లే శ్యామ్‌రావు, ఆడ మనకు, పెందూర్ బాధిరావు, బొబ్బిలి బాలాజీతో పాటు పలువురు గ్రామస్థాయి నాయకులు ఉన్నారు.పార్టీ బలోపేతం, బూత్ స్థాయి కార్యకర్తల సమన్వయం మరియు సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమని నాయకులు పేర్కొన్నారు. సమావేశం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ వారు ఖానాపూర్‌కు పయనమయ్యారు.

జూన్ 20న 2వ జాతీయ లోక్ అదాలత్

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యం లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టుల్లో, హైకోర్టుతో సహా 2026 జూన్ 20న 2వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా వివిధ రకాల సివిల్, రాజీకి అనువైన క్రిమినల్, మోటారు ప్రమాద పరిహారం, బ్యాంకు రుణాలు, కుటుంబ వివాదాలు తదితర కేసుల ను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించు కునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరిం చుకోవాలని కోరారు. సంబం ధిత శాఖలు, అధికారులు న్యాయ సేవా సంస్థలు విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించా లని సూచించారు. ఈ కార్య క్రమంలో గరిష్ట సంఖ్యలో ప్రజలు పాల్గొని లోక్ అదాల త్ సేవలను విని యోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

రోడ్డు ప్రమాద భీమా చెక్ ను అందజేసిన సీపీ

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)

రోడ్డు ప్రమాదంలో మరణించి న కానిస్టేబుల్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా మంగళవారం ప్రమాద బీమా చెక్ ను అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏ. ఆర్. కానిస్టేబుల్ గా పని చేస్తున్న ఆర్. సతీష్ గత సంవత్సరం మే 15వ తారీకు స్టేషన్ ఘన్ పూర్ మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ తీవ్రంగా గాయ పడి చికిత్స పొందుతూ మరణించాడు. దీనితో మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా 5లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషన ర్ మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి అందాల్సిన బెనిఫిట్స్ త్వరగా అంద జేయాలని సీపీ అధికారుల ను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, సూపరింటెండ్ సంధ్య, సహాయకులు తులసి పాల్గొన్నారు.

హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

- ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఆకాంక్ష

పోలవరం జూన్ 9 (ప్రజా వీక్షణం)

హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ జన్మ దినోత్సవం సందర్భంగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ శ్రీమతి కొవ్వాసు జగదీశ్వరి హృదయపూర్వక శుభాకా ంక్షలు తెలిపారు. ప్రజాసేవ, రాజకీయ రంగం మరియు సినీ పరిశ్రమలో బాలకృష్ణ అందిస్తున్న సేవలు ఆదర్శ ప్రాయమని ఆమె పేర్కొన్నారు.బాలకృష్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతో షాలతో మరెన్నో జన్మదినోత్సవాలు జరుపు కోవాలని జగదీశ్వరి ఆకాంక్షించారు. ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఆయనకు కలగాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడిగా, నటుడిగా బాలకృష్ణ ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ప్రజల మన్ననలు పొందాలని ఆమె ఆకాంక్షించారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

పట్టీసీం గ్రామంలో ప్రజలకు నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన

- పోలవరం ఎస్సై పి. అప్పారావు

పోలవరం జూన్ 9 (ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా పోలీసు సూపరిం టెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, జంగారెడ్డి గూడెం సబ్ డివిజన్ పోలీసు అధికారి సుస్మిత రామనాథన్, ఐపీఎస్ సూచనలతో, పోలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. కృష్ణ కుమార్ పర్య వేక్షణలో, పోలవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. అప్పారావు, పట్టిసం గ్రామంలో ప్రజా అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రజలకు నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు, అత్యవసర సేవల కోసం 112 హెల్ప్‌లైన్ నంబర్ వినియోగం, సైబర్ నేరాల బారిన పడినప్పుడు ఫిర్యాదు చేయవలసిన 1930 హెల్ప్‌లైన్ నంబర్, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తించి తిరిగి పొందేందుకు ఉపయోగపడే సి ఈ ఐ ఆర్ పోర్టల్, అలాగే మిస్సింగ్ వాహనాల గుర్తింపు మరియు రికవరీ విధానాల గురించి వివరించారు. అదేవిధంగా యువత నాటు సారా, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం మరియు సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలియ జేశారు. రోడ్డు భద్రతలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల

వాహనాలలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ప్రజలకు వివరించారు. అదేవిధంగా క్రికెట్ బెట్టింగ్, కోడిపందాలు, జూదం మరియు ఇతర చట్టవిరుద్ధ కార్య కలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇటువంటి కార్య కలాపాలలో పాల్గొనేవారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, స్థానిక నాయకులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కొమరం భీమ్, అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ

- ముఖ్య అతిథిగా స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

పోలవరం జూన్ 9 (ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా టీ.నర్సాపురం మండలంలో కొమరం భీమ్ మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని మహనీయుల సేవలను స్మరించుకున్నారు. సమాజ అభ్యున్నతికి వారి ఆశయాలు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున హాజరైన కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి, ఏపీ ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు, టీడీపీ సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు, రాంబాబు, ఏఎంసీ చైర్మన్ రామారావు, కాకి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై మహనీయులకు నివాళులర్పించారు. సామాజిక సమానత్వం, గిరిజన మరియు బలహీన వర్గాల అభివృద్ధికి అందరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను తగ్గించాలి - (సిఐటియు)

కంచికచర్ల జూన్ -9 -(ప్రజావిక్షణం న్యూస్)

సిఐటియు కంచికచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను తగ్గించాలని అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహిస్తున్న కార్మికులు సిఐటియు నాయకులు

ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే కళ్యాణ్, గోపీనాయక్ మాట్లాడుతూలి మే నెలలో కేవలం 15 రోజుల్లో మోడీ ప్రభుత్వం నాలుగు సార్లు డీజిల్ పెట్రోల్ ధరలను పెంచి ప్రజల నడ్డి విరిచింది మే 15న పెట్రోల్ డీజిల్ పై లీటరుకు 3రూపాయలు మే 19న 90 పైసలు,మే 23న పెట్రోల్ 87 పైసలు పెంచిందన్నారు. మన రాష్ట్రంలో కృష్ణ – గోదావరి బేసిన్లో ఉత్పత్తి అవుతున్న చమురును గుజరాత్, మహారాష్ట్రలకు తరలించి అక్కడి నుంచి దేశమంతట అమ్ముకొని రిలయన్స్ లాంటి కంపెనీలు భారీగా లాభపడుతుంటే మన ఆయిల్ కొరతతో ఇబ్బందులు పడుతున్నాము. కేజీ బేసిన్ లో ఉత్పత్తి అవుతున్న గ్యాస్, ఆయిల్లో చట్టబద్ధంగా 50% వాటా రాష్ట్రానికి రావాలి. దీన్ని సాధించడం ద్వారా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ను చౌకగ ప్రజలకు అందించ వచ్చు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆదాయం వస్తుంది. టిడిపి,జనసేన, వైసీపీ పార్టీలు ఈ హక్కును సాధించు కోవడానికి ఎందుకు సిద్ధం కావడంలేదని ప్రజలు ప్రశ్నించాలి .కూటమి ప్రభుత్వం మచిలీపట్నం చమురు సహజవాయు బావులను వేదాంతకి వేస్తున్నారు. ట్రంప్ సేవలో మోడీ – మోడీ భజనలు టిడిపి, జనసేన,వైసిపి పార్టీల నాయకులు

ఉండడాన్ని రాష్ట్ర ప్రజలు నిలదీయా లని కార్మిక సంఘాలు పిలుపు నిస్తున్నాయి. పెంచిన పెట్రోల్, డీజిల్, ధరలను వెంటనే పన్నులు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతి రేకంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెంచిన ధరలను తగ్గించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సిఐటియు కంచికచర్ల మండల కన్వీనర్ బెజ్జం భూషణం,సుధాకర్ శ్రీనివాసరావు, మాణిక్యరావు,విజయ్ కుమార్, మరియదాసు లక్ష్మి కార్మికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి

నేదునూరి జ్యోతి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)

పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలతో పాటు నిత్యా వసర వస్తువుల ధరలు అధికమై సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్య దర్శి నేదునూరి జ్యోతి విమర్శించారు. మంగళవారం జనగామలో జరిగిన భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా మహాసభలో ఆమె మాట్లాడుతూ, మహిళలపై హింస, అత్యాచారాలను అరికట్టాలని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాల ని కోరుతూ ఈ నెల 10న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.

ఎనుమాముల ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)

త్రైమాసిక తనిఖీ షెడ్యూల్ లో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం ఎనుమాముల మార్కెట్ యార్డ్‌లోని ఈవీఎం గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో భద్ర పరిచిన ఈవీఎంల నిర్వహ ణ, భద్రతా ఏర్పాట్లు, సీసీటీ వీ పర్యవేక్షణ వ్యవస్థ, ప్రవేశ నియంత్రణ చర్యలను పరిశీలించారు. గోదాం వద్ద అమలులో ఉన్న భద్రతా ప్రమాణాలు, రికార్డుల నిర్వహణపై పరిశీలించారు. ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్ ఎన్నికల విభాగ డిటి రంజిత్, సంబంధిత అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

అంగన్వాడి ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

దేవరకద్ర జూన్ 9 ప్రజావి క్షణం

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అంగన్వాడి ఉపాధ్యాయులకు ప్రభుత్వం వెంటనే ప్రతి నెల ఒకటో తేదీన వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రప్రభుత్వం నిర్ణయము తీసుకున్న ప్రీ ప్రైమరీ కేంద్రాలను వెంటనే రద్దు చేయాలని ఈ కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగిస్తూ వెంటనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఐ సి డి ఎస్ ను బలోపేతం చేయాలని ఉపాధ్యాయులు కోరారు. పదిహేను వేల ఖాళీ పోస్టులను వెంటనే ఒకేసారి భర్తీ చేయాలని ఈ సమస్య పరిష్కారం కోసం తక్షణమే ప్రభుత్వం చర్యలు చేపట్టాలి, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం 18 వేలువేతనం పెంచాలి అలాగే వారికి పీఎఫ్ సౌకర్యం కల్పించాలి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో అంగన్వాడీ ఉపాధ్యాయులకు హెల్పర్లకు గ్రాంట్యూటీ అమలు చేయాలి, ప్రభుత్వం వెంటనే అంగన్వాడి ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఒక వినతిపత్రం ను ఉప తాసిల్దార్ దీపికకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వీణా విజయన్‌కు ఇడి నోటీసులు

- 12న కొచ్చిలో విచారణకు హాజరు కావాలని ఆదేశం

తిరువనంతపురం,జూన్9 (ప్రజా వీక్షణం న్యూస్)

సీఎమ్ఆర్ఎల్–ఎక్సాలాజిక్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్స్ కేసుకు సంబంధించి 'ది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూతురు వీణా విజయన్‌కు సమన్లు జారీ చేసింది. జూన్ 12వ తేదీన శుక్రవారం కొచ్చిలోని ఆఫీస్‌లో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. వీణా విజయన్‌తో పాటు 9మందికి ఈడీ సమన్లు జారీ చేసింది. పినరయి విజయన్ కుమార్తె వీణా విజయన్‌కు చెందిన ఐటీ కన్‌స్టలెన్సీ సంస్థ ఎక్సాలాజిక్ సొల్యూషన్స్.. ప్రైవేట్ మైనింగ్ కంపెనీ అయిన సీఎమ్ఆర్ఎల్‌తో ఓ ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందం కింద సీఎమ్ఆర్ఎల్ కంపెనీ.. వీణా విజయన్ కంపెనీకి 1.72 కోట్ల రూపాయల నుంచి 2.78 కోట్ల రూపాయల వరకు చెల్లించింది. అయితే, ఎక్సాలాజిక్ సొల్యూషన్స్.. సీఎమ్ఆర్ఎల్ కంపెనీకి ఎలాంటి ఐటీ సేవలు అందించకుండానే ఈ మొత్తాన్ని చెల్లించినట్లు దర్యాప్తులో తేలింది. ముఖ్యమంత్రితో ఉన్న కుటుంబ సంబంధాల వల్లే ఈ అక్రమ చెల్లింపులు జరిగాయని ఆదాయపు పన్ను శాఖ పేర్కొంది. నేపథ్యంలోనే సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ వీణా విజయన్‌పై కంపెనీల చట్టం కింద కేసు నమోదు చేసింది. అంతేకాదు.. ఈ నిధుల మళ్లింపుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీ లాండరింగ్ చట్టంకింద విచారణ చేపట్టింది. ఈ కేసులో ఈడీ విచారణను రద్దు చేయాలని కోరుతూ సీఎంఆర్ఎల్ సంస్థ కేరళం హైకోర్టును ఆశ్రయించింది. మే 26వ తేదీన విచారణ చేపట్టిన న్యాయస్థానం.. సీఎంఆర్ఎల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది.

జోసా 2026 అభ్యర్థులకు ఎన్ఐటీ వరంగల్ ఓపెన్ హౌస్ విద్యార్థులతో ప్రత్యక్షంగా మమేకమైన డైరెక్టర్

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)

జాయింట్ సీట్ అలొకేషన్ అథారిటీ (జోసా) 2026 కౌన్సెలింగ్‌లో పాల్గొనే విద్యార్థులు వారి తల్లిదండ్రు ల కోసం నేషనల్ ఇన్‌స్టిట్యూ ట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్ మంగళవారం అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్ లో ఓపెన్ హౌస్ కార్య క్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. సంస్థలోని విద్యా ప్రమాణా లు, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, పరిశోధన అవకాశాలు, విద్యార్థి జీవనం, అలాగే అద్భుతమై న ప్లేస్‌మెంట్ అవకాశాల గురించి వివరించారు. విద్యార్థులు తమ భవిష్యత్తు కు అనుగుణంగా సరైన నిర్ణయాలు తీసుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. డీన్ (అకాడెమిక్) ప్రొఫెసర్ వెంకయ్య చౌదరి సంస్థలోని విద్యా కార్యక్రమాలు, అకాడెమిక్ అవకాశాల గురించి వివరించగా, ప్రవేశాల ఇన్‌చార్జి ప్రొఫెసర్ రామ్ రెడ్డి జోసా కౌన్సెలింగ్ మరియు ప్రవేశ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన చర్చా కార్య క్రమంలో విద్యార్థులు, తల్లి దండ్రులు డీన్లు, విభాగాధి పతులు, అధ్యాపకులతో నేరుగా మాట్లాడి విద్యా కార్యక్రమాలు, ప్లేస్‌మెంట్లు, హాస్టల్ సౌకర్యాలు, విద్యార్థి జీవనం తదితర అంశాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్య క్రమాన్ని సంస్థ అధికారిక యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయగా, అధ్యాపకులు, ప్రవేశాల ఇన్‌చార్జిలు, సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

సంపాదకీయం

ట్రంప్‌కు వీసా దెబ్బ !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మహాశయుడికి ఎదురుగాలి వీస్తోంది. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఇప్పటికే ఇరాన్‌పై యుద్ధం చేయడాన్ని అమెరికా పౌరులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. ఇక ప్రపంచమంతా కూడా ట్రంప్ యుద్ధ పిపాసపై మండిపడుతోంది. అనేక దేశాలు ఆర్థిక సంక్షోభంలో పడ్డాయి. ఇంధనం దొరక్క అనేక దేశాలు అల్లాడి పోతున్నాయి. ఈ తరుణంలో ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. తాజాగా విదేశీ వృత్తి నిపుణుల హెచ్1బీ వీసాలకు ట్రంప్ సర్కార్ విధించిన లక్ష డాలర్ల ఫీజు చట్టవిరుద్ధమంటూ అమెరికాలోని బోస్టన్ ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పుతో అనేక కంపెనీలకు ఊరట లభించినట్లయ్యింది. దీనిపై ప్రవాస భారతీయ సంఘాలు, డెమోక్రాట్లతో పాటు ట్రంప్ సొంత పార్టీ అయిన రిపబ్లికన్ నేతలూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ పరిణామాలు వీసాల జారీపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయన్న చర్చ జరుగుతోంది. అలాగే ఈ తీర్పుతో భారతీయులకు ప్రయోజనం ఎంతన్నది కూడా చర్చిస్తున్నారు. అమెరికా హెచ్-1బీ అనేది.. నాన్ ఇమిగ్రెంట్ వీసా. ప్రధానంగా ప్రత్యేక వృత్తుల్లో సాంకేతిక నైపుణ్యమున్న విదేశీయులను ఉద్యోగాల్లో నియమించుకోవటానికి యూఎస్ కంపెనీలను ఇది అనుమతిస్తుంది. అగ్రరాజ్యం ఏటా 65వేల మందికి ఈ వీసాలను జారీ చేస్తుంది. దీంతోపాటు అక్కడే మాస్టర్స్ చేసిన మరో 20వేల మందికి ఇవ్వాలనే నిబంధన ఉంది. అంటే మొత్తంగా ఏటా 85వేల హెచ్-1బీ వీసాలు జారీ అవుతుంటాయి. ఈ వీసాలు పొందినవారిలో దాదాపు 70శాతం మంది భారతీయులే ఉంటున్నారు. ఆ తర్వాత చైనా రెండో స్థానంలో ఉంది. సాధారణంగా వీసాల కోసం అయ్యే ఖర్చును కంపెనీలు భరిస్తాయి. గతంలో ఇందుకోసం 2 వేల నుంచి 5 వేల డాలర్ల వరకూ ఖర్చు కాగా.. గతేడాది సెప్టెంబరులో ఈ వీసా ఫీజును ట్రంప్ ఏకంగా లక్ష డాలర్లకు పెంచేసారు. విదేశీ ఉద్యోగులపై ఆధారపడకుండా కంపెనీలు అమెరికన్లను నియమించుకోవాలనే ఉద్దేశంతో ఈ ఫీజును పెంచారు. దీంతో భారతీయులపై పెను ప్రభావమే పడింది. ఈ స్థాయిలో ఫీజును భరించలేక చాలా కంపెనీలు హెచ్-1బీ నియామకాలను తగ్గించాయి. ఈ ఫీజును సవాల్ చేస్తూ పలు న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే హెచ్-1బీ వీసా ఫీజులపై విచారణ జరిపిన బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టు.. అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలపనందున దానిని చట్టవిరుద్ధ పన్నుగా పరిగణిస్తున్నామని స్పష్టం చేసింది. ఈ ఫీజు చెల్లబోదంటూ కీలక తీర్పు వెలువరించింది. దీంతో అమెరికా కంపెనీలపై తక్షణ ఆర్థికభారం తగ్గినట్లయ్యింది. అయితే, తీర్పు నేపథ్యంలో ఈ ఫీజును పూర్తిగా ఎత్తివేస్తారా? అంటే కాదనే సమాధానమే వినిపిస్తోంది. బోస్టన్ కోర్టు తీర్పును ఉన్నత న్యాయస్థానాల్లో అప్పీల్ చేస్తామని వైట్‌హౌస్ వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి. అదే జరిగితే.. మరికొన్ని నెలల పాటు ఈ అంశం న్యాయస్థానాల్లో మగ్గనుంది. గతంలో కింది కోర్టు ఇచ్చిన తీర్పును ట్రంప్ సర్కారు అప్పీల్ చేసి గెలిచిన సందర్భాలూ ఉన్నాయి. దీన్నిబట్టి చూస్తే.. ఫీజు భారం నుంచి కంపెనీలకు పూర్తి మినహాయింపు దక్కనట్టే..! ఈ తీర్పు వల్ల ఏటా ఇచ్చే హెచ్-1బీ కోటాలో ఎలాంటి మార్పు ఉండదు. వీసా వస్తుందన్న గ్యారెంటీ కూడా లేదు. కాకపోతే.. ప్రస్తుతానికి ఫీజు భారం తగ్గడంతో ఈ అవకాశాన్ని అమెరికా కంపెనీలు సద్వినియోగం చేసుకునే వీలుంది. ఇప్పటికే వృత్తి నిపుణుల కొరతతో సతమతమవుతున్న కంపెనీలు.. మళ్లీ విదేశీ ఉద్యోగుల నియామకాలు పెంచుకునే వీలుంది. సాధారణంగా వీరిలో అత్యధిక అవకాశాలు భారతీయులకే దక్కుతాయి కాబట్టి.. మనవాళ్లకు కొంతమేర ఉపశమనం లభించినట్లేనని వృత్తి నిపుణులు భావిస్తున్నారు. అయితే అనేక వివాదాస్పద నిర్ణయాలతో ట్రంప్ ప్రజలను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఈ వీసా నిబంధనల కారణంగా అమెరికాకు వచ్చే వృత్తి నిపుణులకు కొరత ఏర్పడింది. ఈ క్రమంలో హెచ్-1బీ వీసా ఫీజుపై ట్రంప్ నిర్ణయాన్ని కొట్టివేస్తూ.. ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పుపై అమెరికా లోని ప్రవాస భారతీయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధమని కోర్టు స్పష్టం చేసింది. ఫౌండేషన్ ఫర్ ఇండియా అండ్ ఇండియన్ డయాస్పోరా స్టడీస్ కి చెందిన చీఫ్ స్పందించారు. హెచ్-1బీ వీసా రుసుముపై ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఆధారిత వలసల వ్యవస్థపై స్థిరత్వాన్ని ఇది తిరిగి తీసుకొస్తుందన్నారు. అమెరికాలో సాంకేతిక, ఆరోగ్య సంరక్షణ, అధునాతన తయారీ రంగాల వృద్ధికి ప్రపంచంలోని ప్రతిభావంతులు అవసరమని ఇక్కడి నిపుణులు అభిప్రయాపడ్డారు. విధానపరమైన మార్పులు, చట్టబద్ధమైన అధికారం, ఆర్థిక గణాంకాలపై ఆధారపడి ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇండియాస్పోరా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజీవ్ జోషిపురా కోర్టు తీర్పుపై హర్షాతిరేకాలు తెలియజేశారు. అయితే, ట్రంప్ యంత్రాంగం ఈ విషయాన్ని ఇంతటితో ముగుస్తుందా.. లేదా అనే దానిపై అనుమానం వ్యక్తంచేశారు. ట్రంప్ యంత్రాంగానికి, న్యాయవ్యవస్థలకు మధ్య ఇటీవల జరిగిన పలు వివాదాలను ప్రస్తావించారు. చట్టానికి విరుద్ధంగా.. విధానపరమైన అంశాలతో అమెరికా ప్రభుత్వం హెచ్-1బీ వీసాదారుల కు మరిన్ని అడ్డంకులు సృష్టించవచ్చని హెచ్చరించారు. హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ గతేడాది సెప్టెంబరులో ట్రంప్ తీసుకొన్న నిర్ణయం సంచలనం సృష్టించింది. ట్రంప్ నిర్ణయాన్ని యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో సహా పలు డెమోక్రటిక్ రాష్ట్రాలు కోర్టులో సవాల్ చేశాయి. ఈక్రమంలో బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టు ట్రంప్ నిర్ణయం చట్టవిరుద్ధమైనదని ప్రకటించింది. అమెరికా కాంగ్రెస్ ఆమోదం లేకుండా అధ్యక్షుడు మాత్రమే దీనిపై నిర్ణయం తీసుకోలేరని స్పష్టం చేసింది. అయితే, ఈ తీర్పుపై ట్రంప్ యంత్రాంగం అప్పీల్ చేయనున్నట్లు తెలుస్తోంది.

అవగాహనతోనే మలేరియా నిర్మూలన సాధ్యం

- బొర్రంపాలెం పి.హెచ్.సి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, మానవహారం

బొర్రంపాలెం, జూన్ 9(ప్రజా వీక్షణం)

సమాజంలో అవగాహన పెంచడం ద్వారానే మలేరియా మహమ్మారిని పూర్తిగా నిర్మూలించవచ్చని వైద్యాధికారులు పేర్కొన్నారు. మలేరియా మాసోత్సవాల సందర్భంగా ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం బొర్రంపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం ఒక భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వైద్యాధికారి డాక్టర్ ఎ.ఎమ్. ఆంజనేయులు అధ్యక్షతన పి.హెచ్.సి సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మెయిన్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెయిన్ సెంటర్ వద్ద సిబ్బంది అంతా మానవహారంగా ఏర్పడి, మలేరియా వ్యతిరేక నినాదాలు చేస్తూ, వ్యాధి నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా సబ్ యూనిట్ మలేరియా అధికారి మాట్లాడుతూ మలేరియా మాసోత్సవాల ఆవశ్యకతను వివరించారు. కీటకజనిత వ్యాధుల నివారణ, వివిధ రకాల జ్వరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా: పరిసరాల పరిశుభ్రతను పాటించడం, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం,అలాగే రాత్రి వేళల్లో దోమతెరలను తప్పనిసరిగా వాడడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని సూచించారు. 2030 సంవత్సరం నాటికి దేశాన్ని మలేరియా రహితంగా మార్చే దిశగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు వైద్యాధికారి హర్ష, ఆరోగ్య విస్తరణ అధికారి బి. ఏడుకొండలు, సూపర్ వైజర్ కృష్ణవేణి, ఎమ్.హెచ్.ఎ కె. శ్రీనివాసరావుతో పాటు పీహెచ్‌సీ పరిధిలోని ఎమ్.ఎల్.హెచ్.పి లు, ఎ.ఎన్.ఎమ్ లు, మరియు ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సిర్పూర్ నియోజకవర్గంలోని పోడు రైతుల సమస్యలు పరిష్కరించండి.ఇంచార్జి పీసీసీఎఫ్ కోరిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జూన్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా హైదరాబాద్ నగరంలోని అరణ్య భవనంలో ఇంచార్జి ప్రిన్సిపల్ చీఫ్ కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ శ్రీ వినయ్ కుమార్ ను కలిసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతలమానేపల్లి మండలం దిందా, కర్జెల్లి, బెజ్జూర్ మండలంలోని పాపన్ పేట మరియు పెంచికల్పేట్ మండలంలోని దరోగపల్లి తదితర గ్రామాల్లో ఫారెస్ట్ అధికారులు పోడు రైతులపై దౌర్జన్యాలు చేస్తున్నారని వెంటనే పోడు భూముల స్వాధీన ప్రక్రియను నిలిపివేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన ఇంచార్జి పీసీసీఎఫ్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డీఎఫ్ఓ తగు ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో మాజీ జడ్పీటీసీ ఎల్ముల్లే మల్లయ్య, ఉప సర్పంచ్ దుబ్బుల మురళి, సత్పుతే తుకారాం, చౌదరి నవీన్ పాల్గొన్నారు.



Dr. PALVAI HARISH BABU
MS (Ortho) DNB (Ortho)
MLA, Sirpur - 091
TELANGANA LEGISLATIVE ASSEMBLY
Mobile : 9502781218
Email : harishpalvai@gmail.com

Date: 09/06/2026

To
The Principal Chief Conservator of Forests,
Government of Telangana,
Hyderabad.

Sub: Overzealous attitude of forest officials with regards to podu farmers in Sirpur assembly constituency - Request - Regarding.

This is to bring to your kind notice that in the past 2 months podu farmers are facing a lot of hardships in Sirpur assembly constituency.

The forest officials are threatening the podu farmers to leave the forest lands which have been cultivated by the farmers since generations.

For instance, podu farmers in Dimda & Karjelli of Chinthalamanepally mandal, Darogapally village of Penchikalpet mandal and Papanpet Village of Bejjur mandal have been specifically targeted for retrieval of podu lands. This is causing confrontations frequently resulting in law-and-order situation.

I request you to take cognizance of the matter so that the podu farmers are not harassed by the forest officials and a good atmosphere is not disturbed.

Thanking you in anticipation,

Regards
(Dr. Palvai Harish Babu)

H.No. 3-4-20, Sirsilk Colony, Kagaznagar - 504296, Kumuram Bheem Asifabad Dist.

గచ్చిబౌలి చోరీ కేసులో పురోగతి

- నేపాలీ దంపతులు అరెస్ట్ - భారీగా బంగారు ఆభరణాలు స్వాధీనం

హైదరాబాద్,జూన్ 9 (ప్రజా వీక్షణం న్యూస్)

గచ్చిబౌలి చోరీ కేసులో నేపాలీ దంపతులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తర్‌ప్రదేశ్-నేపాల్ సరిహద్దు వద్ద ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి భారీగా బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలిలోని హిల్ రిడ్జ్ విల్లాలో నివాసం ఉంటున్న పారిశ్రామికవేత్త ప్రకాశ్ ఇంట్లో నెల రోజుల క్రితమే నేపాలీ దంపతులు కమలా షాహీ, విమల్ షాహీ పనికి చేరారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో కోట్లు విలువ చేసే బంగారు ఆభరణాలతో దంపతులు పరారయ్యారు. కొద్దిరోజుల క్రితం ముంబై వెళ్లిన పారిశ్రామికవేత్త కుటుంబం ఆదివారం తిరిగి వచ్చింది.ఇంట్లో నేపాలీ దంపతులు కనిపించకపోవడంతో వెళ్లిపోయారని మొదట భావించారు. అయితే, లాకర్‌లో ఉన్న బంగారం మొత్తం చోరీకి గురైనట్లు గుర్తించిన యజమాని.. గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితులను పట్టుకునేందుకు ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఉత్తరాఖండ్, యూపీ, నేపాల్ సరిహద్దుల్లో నిందితుల కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు ఉత్తర్‌ప్రదేశ్ పోలీసుల సహకారంతో యూపీ-నేపాల్ సరిహద్దు వద్ద ఇద్దరు నిందితులను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి ఆరు కోట్లు విలువ చేసే బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు తప్పనిసరి

- జిల్లా కలెక్టర్ సత్య శారద

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)

బయోమెడికల్ వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ ప్రజా రోగ్యం, పర్యావరణ పరి రక్షణకు ఎంతో కీలకమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఐఎం ఏ హాల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ, ఆసుపత్రుల్లో వ్యర్థాలను రంగుల వారీగా వేరు చేసి సురక్షితంగా నిర్వహించాలని సూచించా రు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి క్లాత్ బ్యాగులను ప్రోత్సహించాల ని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యాధికారు లు, ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రు ల ప్రతినిధులు పాల్గొన్నారు.

పాలమూరు వర్సిటీలో విద్యార్థి బలవన్మరణం

- హాస్టల్ గదిలో ఉరేసుకున్న ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థి
- కారణాలపై పోలీసుల దర్యాప్తు..

దేవరకద్ర, జూన్ 9 ప్రజా విక్షణం

పాలమూరు విశ్వవిద్యాలయంలో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన టీ. కార్తీక్ (23) పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. తన కోర్సుకు సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టు సమర్పించేందుకు సోమవారం విశ్వవిద్యాలయానికి వచ్చిన అతడు, మంగళవారం ఉదయం హాస్టల్ గదిలో ఉరేసుకుని కనిపించాడు.తోటి విద్యార్థులు గమనించి అధ్యాపకులకు సమాచారం అందించగా, వారు వెంటనే పోలీసులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థిని జిల్లా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్నారు.విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ నేపథ్యంలో పోలీసులు అతని సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

ఆకాశంలో వింత.. రెండు గ్రహాలు కలయిక..

దేవరకద్ర జూన్ 9 ప్రజా విక్షణం

ఆకాశంలో మంగళవారం రాత్రి రెండు గ్రహాలు కలయికతో ఒక వింతజరిగింది. ఆకాశంలో గురు శుక్ర రెండు గ్రహాలు కర్కాటక రాశిలో కలయిక. ఈ రెండింటిని గజలక్ష్మి యోగము అని అంటారని పండితులు తెలిపారు.

గంజాయి పార్టీ పై పోలీసుల దాడి

పాతబస్తీకి చెందిన ఆయుర్వేద డాక్టర్ అరెస్ట్

హైదరాబాద్,జూన్ 9 (ప్రజా వీక్షణం న్యూస్)

నగరంలోని పాతబస్తీ చంద్రాయణగుట్ట బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి పార్టీపై పోలీసులు దాడులు చేశారు. క్రిస్టల్ టౌన్‌షిప్‌లోని ఓ ఇంటిలో గంజాయి పార్టీ జరుగుతున్నట్లు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించి... ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి సుమారు 220 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఊటీ, కొడైకెనాల్ ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకొచ్చినట్లు విచారణలో వెల్లడైంది.

ప్రజావీక్షణం
దినపత్రిక

ఆటోలో మరిచిపోయిన బంగారు నగలు, నగదు బాధితురాలికి అప్పగించిన కెయుసి పోలీసులు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)

ఆటోలో మరిచిపోయిన బంగారు ఆభరణాలు, నగదు ఇతర విలువైన పత్రాలను గుర్తించి బాధితు రాలికి అప్పగించిన కెయుసి పోలీసుల సేవలను స్థానికు లు అభినంది స్తున్నారు. వనం రేణుక (60), భర్త లేట్ కుమారస్వామి, ఎల్‌బీ నగర్, హైదరాబాద్‌కు చెందిన ఆమె ఈ నెల 4వ తేదీ రాత్రి స్నేహనగర్‌లోని బంధువుల ఇంటి నుంచి సప్తగిరి కాలనీలో ఉన్న తన చెల్లెలి ఇంటికి వెళ్లేందుకు ప్యాసింజర్ ఆటో ఎక్కారు. సప్తగిరి కాలనీలో దిగిన అనంతరం తన లగేజ్ బ్యాగ్ తీసుకుని వెళ్లగా, చేతి బ్యాగ్‌ను ఆటోలోనే మరిచి పోయారు. ఆ హ్యాండ్ బ్యాగ్‌లో రెండున్నర తులాల బంగారు గొలుసు, రూ.3 వేల నగదు, ఆధార్ కార్డు,ఏటీఎం కార్డులు తదితర విలువైన వస్తువులు ఉన్నాయని గుర్తించిన రేణుక అదే రాత్రి కెయుసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే స్పందించిన కెయుసి ఇన్‌స్పెక్టర్ ఎస్. రవికుమార్ క్రైమ్ సిబ్బందికి ఆటో ఆచూకీ కనుగొనాలని ఆదేశించారు. దీంతో పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తూ ఆటోను గుర్తించి, డ్రైవర్ వివరాలను సేకరిం చారు. అనంతరం ఆటోలో మిగిలి పోయిన హ్యాండ్ బ్యాగ్‌ను స్వాధీనం చేసుకుని అందులో ఉన్న బంగారు ఆభరణాలు, నగదు, పత్రాల ను భద్రంగా బాధితురాలికి అప్పగించారు. తన విలువైన వస్తువులు తిరిగి లభిం చడం తో వనం రేణుక పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేసు ఛేదనలో కృషి చేసిన క్రైమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎం.డి. అహ్మద్ పాషా, కానిస్టేబుల్ జె. రాజశేఖర్‌లను కెయుసి ఇన్‌స్పెక్టర్

ఎస్. రవికుమార్ అభినందించారు.

రామమ్మగూడెంలో కొమరం భీమ్, అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ.. ఘనంగా భోజన ఏర్పాట్లు

- పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా ఆవిష్కరణ

- ఘనంగా ఏర్పాట్లు చేసిన కూటమి సీనియర్ నాయకులు పూసం అంజిబాబు

టి.నర్సాపురం (ఏలూరు జిల్లా), జూన్ 09:

ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండలం ఏపిగుంట పంచాయతీ రామమ్మగూడెం గ్రామంలో ఆదివాసి నాయకులు కొమరం భీమ్ మరియు డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కొమరం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు ఆదివాసి నాయకులు తమ సంప్రదాయ థింసా నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే, గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. "ఆదివాసుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానాయకుడు కొమరం భీమ్. 'జల్–జంగల్–జమీన్' నినా దంతో గిరిజనుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మర ణీయం. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం,

సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి కోసం చేసిన కృషి దేశానికి మార్గదర్శకం. యువత వీరి ఆశ యాలను ఆదర్శంగా తీసుకుని విద్యా, సామాజిక బాధ్యతలతో ముందుకు సాగాలి." అని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. అలాగే ఈ మొత్తం కార్య క్రమం విజయవంతం కావడంలో కూటమి సీనియర్ నాయకులు పూసం అంజిబాబు అత్యంత కీలక పాత్ర పోషించారు. ఈ విగ్రహాల ఏర్పాటుతో పాటు, సభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఆయనే స్వయంగా ముందుండి నడిపించారు. గిరిజన సంస్కృతి ప్రతిబింబించేలా, మహా నీయుల విగ్రహాలను గ్రామంలో ప్రతిష్ఠించడంలో పూసం అంజిబాబు చేసిన కృషిని పలువురు కొనియాడారు. కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, విద్యా మరియు ఉపాధి అవకాశాల పెంపు కోసం ప్రత్యేక దృష్టి సారించిందని, పోలవరం నియోజక వర్గంలోని గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఎస్టీ కమిషన్ నెంబర్ కాకి లక్ష్మి, పోలవరం ఏ యం సీ చైర్మన్ పొట్టా రామారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శీలం వెంక టేశ్వర రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కాల్నిడీ వాసు, కాల్నిడీ వెంకటరత్నం, రమేష్ వర్మ, సుబ్బు తారక్,వెలిది నాగబాబు, మండల సొసైటీ చైర్మన్ సోంబాబు, ఏపీగుంట పంచాయతీ అధ్యక్షులు సాధనాల బూసి బాబు, మాజీ ఎంపీటిసి కురసం సారమ్మా, బచ్చల వెంకటేశ్వర రావు,ఏఎంసీ డైరె క్టర్లు జట్ల సత్యనారాయణ, తొమ్మిదేళ్ల శ్రీనివాస్,కాల్నీడి రాంబాబు,కాల్నిడీ నారాయణ రావు,చింతలపూడి నవీన్, తోట సత్యనారాయణ, పింగుల మధు, ఆదివాసి జేఏసీ వైస్ చైర్మన్ మొడియం శ్రీనివాస్, ఆదివాసి సంఘం సల హాదారులు కొవ్వాసు శ్రీనివాస్, సోదెం ముక్కయ్య తదితర కూటమి, ఆదివాసీ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమానికి విచ్చేసిన అతిథులకు, కూటమి నాయకులకు, గిరిజన సోద రులకు మరియు గ్రామ ప్రజలందరికీ కూటమి సీనియర్ నాయకులు పూసం అంజిబాబు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా భోజన ఏర్పాట్లు చేశారు. విగ్రహాల ఆవిష్కరణ అనంతరం సభకు హాజరైన వారందరూ విందు భోజనంలో పాల్గొన్నారు.

హనుమకొండ జిల్లాకు నూతనంగా 12 బస్సులు

- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా

- మహిళా సంఘాల బస్సుల ప్రారంభోత్సవం

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)

హనుమకొండ జిల్లాలోని 12 మండ లాల మహిళా స్వయం సహాయక సంఘాల కు నూతనంగా కేటాయించి న బస్సులను హైదరాబాద్ లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం అంద జేశారు. మంగళవారం సికింద్రా బాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రం లోని మహిళా స్వయం సహాయక సంఘాలకు కేటాయించిన బస్సుల ప్రారంభోత్సవాన్ని నిర్వ హించారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలో పేతం చేస్తూ ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కొనుగోలు చేసిన బస్సులను రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పరేడ్ గ్రౌండ్స్ లో ప్రారంభం నేపథ్యంలో జిల్లాలోని 12 మండలాల నుండి దాదాపు 600 మంది మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్టీసీ బస్సుల్లో బయలుదేరారు. పట్టణ పరిధిలో ఉన్న కాజీపేట, హనుమకొండ మండలాలు మినహా మిగతా మండలాల నుంచి ప్రతి బస్సులో యాభై మంది మహిళా సంఘాల సభ్యులు, ఏపీఎం, మహిళా పోలీస్, ఆశా కార్యకర్త వెళ్లారు. పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ బస్సుల ను హనుమకొండ జిల్లాకు 12 బస్సులను కేటాయించగా ఆయా మండలాల మహిళా సంఘాలకు చెందిన సభ్యులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా

అందజేశారు. ఈ సందర్భం గా రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు రూ. 500 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును ముఖ్యమంత్రి మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేశారు. ఇప్పటి వరకు మహిళా సంఘాలకు 5 లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు అంది స్తుండగా ఇకనుండి 10 లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని అధికారులు తెలిపారు. హైదరాబాద్ కు వెళ్లిన వారిలో డీఆర్డీవో మేన శ్రీను, అడిషనల్ డీఆర్డీవో వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, ఆయా మండలాల ఏపీఎంలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బిర్సా ముండా వర్ధంతి సందర్భంగా మంత్రి సీతక్కతో కలిసి నివాళులర్పించిన ఆత్రం సుగుణక్క..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జూన్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా హైదరాబాద్ గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ఆయన చిత్రపటానికి రాష్ట్ర మంత్రి సీతక్కతో కలిసి కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిర్సా ముండా గిరిజనుల హక్కుల సాధన కోసం చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. గిరిజన సమాజ అభ్యున్నతికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం బిర్సా ముండా చూపిన మార్గంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, మార్లవాయి సర్పంచ్ కనక ప్రతిభ, ఇందిరా ఫెల్లోషిప్ జిల్లా కోఆర్డినేటర్ కోవ ఇందిర,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొమ్ముగూడెం విశాల సహకార పరపతి సంఘం పనితీరును పరిశీలించిన కేంద్ర బృందం

- సంఘం పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన కేంద్ర బృందం అధికారులు

తాడేపల్లిగూడెం ప్రతినిధి జూన్ 9 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం మండలంలోని కొమ్ముగూడెం విశాల సహకార పరపతి సంఘం పనితీరును కేంద్ర ప్రభుత్వ సహకార మంత్రిత్వ శాఖకు చెందిన ఐఏఎస్ అధికారి ముకుంద్, రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి వెంకట్, ఏపీ కాబ్ అధికారులు, ఏలూరు జిల్లా సహకార అధికారి ఏ.శ్రీనివాస్, డిసిసిబి అధికారులతోకూడిన కేంద్ర బృందం మంగళవారం పరిశీలించింది. సంఘం నిర్వహణ, సంఘ సభ్యులకు అందిస్తున్న సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక వ్యవహారాల నిర్వహణ తదితర అంశాలతోపాటు సొసైటీ నిర్వహిస్తున్న సూప ర్ బజార్, విత్తన పంపిణీ, రాయితీపై రైతులకు అందిస్తున్న యంత్ర పరికరాలు, ఎరువులు, పురుగు మందులు, వాటర్ బాటిల్స్ వంటి వివరాలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఐఏఎస్ అధికారి ముకుంద్ మాట్లాడుతూ కొమ్ముగూడెం విశాల పరపతి సంఘం రైతులకు అత్యంత కీలకమైన సేవలు అందిస్తుండటం అభినందనీయని కొనియాడుతూ సంఘ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సంఘ అభివృద్ధికి అవసరమైన తమ వంతు సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి ప్రణాళికలను అమలు చేసి, సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని, సభ్యులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అబ్బిన వీర వెంకట్రావు, డైరెక్టర్లు పి.రామకృష్ణ, కారింకి గంగయ్య, సంఘం సిఈవో సీహెచ్.ఎస్.వి.కృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగోను వణికిస్తున్న ఎబోలా ఇప్పటికే 101 మంది మృత్యువాత

న్యూఢిల్లీ,జూన్9 (ప్రజా వీక్షణం)

మధ్య ఆఫ్రికా దేశం కాంగోలో ఎబోలా వైరస్ విజృంభిస్తోంది. ఈ వైరస్ కారణంగా ఇక్కడ ఇప్పటివరకు 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం ఆందోళనను రేకెత్తిస్తోంది. ఈ మేరకు కాంగో ఆరోగ్య అధికారులు ఓ ప్రకటనను విడుదల చేశారు. ఆ ప్రకటన ప్రకారం.. కాంగోలో ఇప్పటివరకు 550కి పైగా ఎబోలా కేసులు నిర్ధరణ అయ్యాయి. వారిలో 101 మంది ప్రాణాలు కోల్పోగా.. 19 మంది కోలుకున్నారు. మరో 309 మంది ఎబోలా అనుమానితులు ఐసోలేషన్‌లో ఉన్నారు. ఆదివారం ఒక్కరోజే ఇటురి, నార్త్ కివులలో 35 కొత్త కేసులు నమోదవగా, మరో 10 మంది మృత్యువాత పడ్డారు. ప్రస్తుతం వైరస్ తీవ్రత పెరుగుతోందని, కొన్నిరోజుల తర్వాత తీవ్రత తగ్గే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. వ్యాధి నిర్ధరణ.. వైరస్‌కు సరైన టీకా, చికిత్స లేకపోవడం సవాళ్లుగా మారాయని తెలిపారు. కేసుల సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉండొచ్చని భావిస్తున్నారు. ఈనేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (చఊ÷క్ష) హెచ్చరికలు జారీ చేసింది. ప్రాంతీయంగా ఈ వ్యాధి మరింత వ్యాపించే ప్రమాదం ఉందని పేర్కొంది.

దిందా గ్రామంలో ఉద్రిక్తత..

- ప్రభుత్వ వైఫల్యం,పోడు రైతుల గోస అక్రమంగా రైతులను తీసుకెళ్తున్న ఫారెస్ట్,పోలీస్ అధికారులు...

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జూన్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలో దిందా గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది వెంటనే తెలంగాణ ప్రభుత్వం,స్థానిక ఎమ్ ఎల్ ఎ, ఎమ్ ఎల్ సి, ఎమ్ పి పరిష్కారం చేయాలి.పోడు రైతులను ఆదుకోవాలి.పోడు భూముల రైతులను తీవ్రంగా పోడు భూముల లలో కొట్టినట్టు సమాచారం ఇందులో వాగుమారి గుండయ్య తీవ్ర గాయాలు మరియు నికడి సుశీల అన్నే మహిళా చేతికి తీవ్రమైన గాయాలు అయినట్టు సమాచారం. వెంటనే విల్లు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరుతున్నాం వాళ్లకు ఏం అయినా అరెస్ట్ అయినా రైతులకు ఏం అయినా అడవి శాఖలే మరియు పోలీసు శాఖలే బాధ్యతా వహించాలి. వాళ్ళు ఏం అయిందో తెలియక దింద లో వాళ్ళ కుటుంబాలు ఆందోళనలలో ఉన్నారు వెంటనే వల్ల సమాచారం బహిర్గతం చెయ్యాలె .మరి రైతులను ఈ ప్రజా ప్రభుత్వం పోలీసులు మరియు అడవి అధికారులు తో కళ్ళతో కొట్టేస్తుంది మరి ఇంతలా నా రైతులతో ఎలా ప్రవర్తించాలో తెలవద .జర ఆలోచన చెయ్యలే సిర్పూర్ నియోజకవర్గం లో నిజంగా ప్రజాస్వామ్యం చచ్చిపోయింది.వెంటనే రైతులను విడుదల చెయ్యాలని డిమాండ్ చేస్తున్నారు.

స్టీల్ ప్లాంట్ మృతుల కుటుంబాలకు 25 లక్షల పరిహారం

గాయపడ్డ వారికి 10 లక్షల చొప్పున సాయం

ప్రమాదఘటన జరగ్గానే కేంద్ర మంత్రుల రాక

మంత్రి లోకేశ్ వెల్లడి

విశాఖపట్నం,జూన్9 (ప్రజా వీక్షణం)

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.25 లక్షల పరిహారం అందజేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. గాయపడినవారికి రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని తెలిపారు. మంగళవారం విశాఖపట్నంలో మంత్రి లోకేశ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్టీల్ ప్లాంట్‌లో నిన్న జరిగిన ఘటన చాలా బాధాకరమని అన్నారు. 4.15 నిమిషాలకు ఈ ప్రమాదం జరిగిందని తెలియగానే కేంద్రమంత్రులు కుమారస్వామి, శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు ఇక్కడికి వచ్చారని తెలిపారు. ఈ ఘటనలో 9 మంది చనిపోయారని... 6 మంది గాయపడ్డారని చెప్పారు. తాము పరిహారం ఇవ్వడానికి ఇక్కడకు రాలేదని... శాశ్వతంగా బాధితులకు అండగా ఉంటామని లోకేశ్ భరోసా కల్పించారు. బాధిత కుటుంబాలతో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్మికులకు పూర్తిగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. తమకు ఉన్న చిత్తశుద్ధితో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. తమకు వాట్సాప్ గ్రూప్ ఒకటి ఉందని.. రాష్ట్రంలో ఎక్కడ ఏ ఘటన జరిగినా తాము తక్షణమే అక్కడకు వెళ్తామని.. అందులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఉన్నారని ప్రస్తావించారు. ఉక్కు కార్మికులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మాటిచ్చారు. 'విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు'తో స్టీల్ ఎ÷–లాంట్‌ని సాధించుకున్నామని వ్యాఖ్యానించారు. 32 మంది ప్రాణ త్యాగాలతో స్టీల్ ప్లాంట్ ఏర్పడిందని ప్రస్తావించారు. ఈ ఘటనపై కార్మిక సంఘాల నేతలు కావాలని అపోహలు సృష్టించొద్దని అన్నారు. 24 గంటలు గడవక ముందే ఇలా మాట్లాడటం భావ్యం కాదని చెప్పారు. విశాఖ ఉక్కును కాపాడాలని కార్మికులు తమను కోరుతున్నారని అన్నారు. విశాఖ ఉక్కుకు పూర్వవైభవం తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఉత్తరాంధ్రలో పెద్దఎత్తున కంపెనీలు వస్తున్నాయని వివరించారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ హయాంలో విశాఖ స్టీల్‌కు సంక్షోభం వస్తే.. ఆనాడు మనం కాపాడుకున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లోకేశ్ చురకలు అంటించారు. 'ఇంత భారీ ప్రమాదం జరిగితే ఇక్కడకు ప్రతిపక్ష టీమ్ లెవెన్ నుంచి కెప్టెన్ వచ్చారా..?. టీం లెవెన్ కెప్టెన్‌కు సమాధానం చెప్పాల్సిన అవసరం మాకు లేదు. మాకు 124 స్థానాలు ఇచ్చిన ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మాకు ఉంది.

ఘనంగా ఎస్ఆర్ విశ్వ విద్యాలయ స్నాతకోత్సవం

- పద్మశ్రీ దీపికా రెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం

- 1,500 మంది పట్టభద్రులకు పట్టాల ప్రదానం

- ప్రతిభావంతులకు పతకాలు, పురస్కారాలు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 09 (ప్రజా వీక్షణం న్యూస్)

ఎస్ఆర్ విశ్వవిద్యాలయం నాలుగో స్నాతకోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించింది. విశ్వ విద్యాలయ అధిపతి, రాజేశ్వర విద్యా సంస్థల అధ్యక్షుడు ఎ. వరదా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ప్రముఖ విద్యా వేత్త ప్రొఫెసర్ వి. రామ్ గోపాల్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.భారతీయ సాంప్రదాయ నృత్య కళల పరిరక్షణ, ప్రాచుర్యానికి విశేష సేవలం దించిన ప్రముఖ కూచిపూడి నర్తకి, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ దీపికా రెడ్డికి విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు పట్టుదల, క్రమ శిక్షణ, ఆత్మవిశ్వాసంతో ఉన్నత లక్ష్యా లను సాధించాలని సూచించారు. విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షు డు ప్రొఫెసర్ దీపక్ గార్గ్ సంస్థ సాధించిన విద్యా, పరిశోధన రంగ విజయాలను వివరించారు. దేశ, ప్రపంచ స్థాయి ర్యాంకుల్లో విశ్వ విద్యాలయం సాధించిన ప్రగతిని ప్రస్తావించారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ రామ్ గోపాల్ రావు పట్టభద్రు లను అభినందిస్తూ నిరంతర అధ్యయనం, సృజనాత్మక త, విలువలతో కూడిన నాయకత్వాన్ని అలవరచు కోవాలని సూచించారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ విద్యా విభాగాలకు చెందిన సుమారు 1,500 మంది విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు బంగారు, వెండి, కాంస్య పతకాలతో పాటు ప్రతిభా పురస్కా రాలు అందజేశారు. కార్యక్రమంలో విశ్వ విద్యాలయ ఉన్నతాధికారు లు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లి దండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కొమరం భీమ్, అంబేద్కర్ ఆశయాలు సాకారం చేస్తాం

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రవి

- రామమ్మగూడెంలో విగ్రహాల ఆవిష్కరణ; ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

- గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: నేతల వెల్లడి

టి.నర్సాపురం (పోలవరం నియోజకవర్గం):జూన్, 9(ప్రజా వీక్షణం)

మహానాయకుడు కొమరం భీమ్, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రవి స్పష్టం చేశారు. మంగళవారం ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండలం ఏపిగుంట పంచాయతీ రామమ్మగూడెం గ్రామంలో ఆదివాసి నాయకులు కొమరం భీమ్ మరియు డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో కలిసి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కొమరం భీమ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించగా, అంబేద్కర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, కొండపల్లి రవిలకు ఆదివాసి నాయకులు తమ సాంప్ర దాయ ధింసా నృత్యాలతో ఘన స్వాగతం పలికారు.ఆదివాసుల ఆత్మ గౌరవ ప్రతీక కొమరం భీమ్ అనంతరం జరిగిన సభలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రవి మరియు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లా డుతూ.. ఆదివాసుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానాయకుడు కొమరం భీమ్ అని కొని యాడారు. "జల్–జంగల్–జమీన్ నినాదంతో గిరిజనుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్మర ణీయంగా నిలిచిపోతుంది. అలాగే దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్. ఆయన అందించిన సామాజిక న్యాయం, సమానత్వం, విద్యాభివృద్ధి ఫలాలు నేడు అందరికీ అందుతున్నాయి." అని కూటమి నేతలు తెలిపారు.యువత వీరిద్దరినీ ఆదర్శంగా తీసుకుని విద్య, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.గిరిజన ప్రాం తాల అభివృద్ధి, మౌలిక సదు పాయాల కల్పన, విద్యా మరియు ఉపాధి అవకాశాల పెంపు కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ మరియు ప్రణాళికలతో ముందుకు సాగుతోందని కొండపల్లి రవి, ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు. పోలవరం నియోజకవర్గంలోని ప్రతి గిరిజన గ్రామానికి తాగునీరు, రోడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పించి సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ ఉత్సవంలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఎస్టీ కమిషన్ మెంబర్ కాకి లక్ష్మి, సభాధ్యక్షులు కోసం అంజిబాబు, ఏఎంసీ చైర్మన్ పొట్ట రామారావు, మాజీ జెడ్పిటిసి నల్లూరి వెంకట చలపతిరావు, ఏఎంసీ డైరెక్టర్లు జట్ల సత్యనారాయణ, తొమ్మిదేళ్ల శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.అలాగే కూటమి నాయకులు పిన్నమనేని మధు, జీవరపు శ్రీరామ్మూర్తి, కాల్నీడి రాంబాబు, శ్రీనివాస్, చింతలపూడి నవీన్, తోట సత్యనారాయణ, పింగుల మధు, ఆదివాసి జేఏసీ వైస్ చైర్మన్ మొడియం శ్రీనివాస్, ఆదివాసి సంఘం సలహాదారులు కొవ్వాసు శ్రీనివాస్, సోదెం ముక్కయ్యలతో పాటు పెద్ద సంఖ్యలో కూటమి కార్యకర్తలు, ఆదివాసీ ప్రజలు పాల్గొన్నారు.

బాసరలో విషాద ఘటన

గోదావరిలోకి దిగి ముగ్గురు గల్లంతు

మైదరాబాద్‌కు చెందిన అన్నదమ్ములుగా గుర్తింపు

నిర్మల్,జూన్ 9 (ప్రజా వీక్షణం)

బాసరలో మంగళవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయానికి వెళ్లిన ముగ్గురు భక్తులు ప్రమావదశాత్తూ గోదావరి నదిలో గల్లంతయ్యారు. హైదరాబాద్‌లోని కాచిగూడ చప్పల్ బజార్‌కు చెందిన ఓ కుటుంబం.. అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయానికి వెళ్లారు. అయితే, దర్శనానికి ముందు పుణ్యస్నానాలు ఆచరించేందుకు కుటుంబ సభ్యులు గోదావరి నదిలోకి దిగారు. లోతును సరిగ్గా అంచనా వేయలేకపోవడంతో బాధిత కుటుంబానికి చెందిన ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. కాగా, గల్లంతైన చంద్రశేఖర్ (38), రామచందర్ (36), మల్లేశ్ కుమార్ (31) అన్నదమ్ములుగా తెలుస్తోంది. ఈ ప్రమాదాన్ని గమనించిన గజ ఈతగాళ్లు.. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అన్నదమ్ములు ముగ్గురు నీటిలో మునిగిపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వారిని సురక్షితంగా కాపాడాలని అమ్మవారిని వేడుకున్నారు. మరోవైపు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి బయలుదేరారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

టి నర్సాపురంలో జనసేన కార్ల ర్యాలీ

- అంబేద్కర్, కొమరం భీమ్ విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం: జనసేన నేతలు

టి.నర్సాపురం, జూన్ 09 (ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లా టి. నర్సాపురంలో మంగళవారం జనసేన పార్టీ నాయకులు ఘనంగా కార్ల ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో.. పార్టీ జెండాలు కట్టిన కార్లతో నాయకులు, కార్యకర్తలు మండలంలోని ప్రధాన రహదారుల గుండా పెద్ద ఎత్తున ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కొమరం భీమ్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనసేన మండల నాయకులు మాట్లా డుతూ.. రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న కూటమి ప్రభుత్వం ఏర్పడటం సంతోషకరమన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చూపిన బాటలో, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని చెప్పారు. గత పాలకుల వైఫల్యాల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు కూటమి నాయకత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సహకారంతో టి. నర్సాపురం మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరించి, గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తమ వంతు కృషి చేస్తామని నేతలు వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చింతలపూడి నవీన్, పోలవరం ఏయంసి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జెట్ల సత్యనారాయణ, తొమ్మిదేళ్ల శ్రీనివాస్, జనసేన మండల సీనియర్ నాయకులు సి హెచ్ నవీన్, కాల్నిడీ నారాయణ రావు, కొప్పుల గంగబాబు, ఉపాధ్యక్షులు మాంద్రు రాము, జెల్ల శివరామ కృష్ణా, బీరమ్ సాయి, కాల్నిడీ నాయుడు, పోతన నాగరాజు, పింగుల మధు, జెబ్బ నాగరాజు, కాల్నిడీ సత్తి బాబు, తోట రామకృష్ణ, దాసరి పుల్లారావు, గణపా తేజ, పండు, జనసేన కార్యకర్తలు మరియు కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష్యాన్ని ముద్దాడిన జీలుగుమిల్లి బిడ్డ: ఆర్ఎస్ఐ నుండి సివిల్ ఎస్ఐగా ఆంజనేయులు ఘన విజయం

జీలుగుమిల్లి, జూన్ 09 (ప్రజావీక్షణం):

కృషి, పట్టుదల, నిరంతర సాధన ఉంటే అనుకున్న లక్ష్యాన్ని సులువుగా చేరుకోవచ్చని నిరూపించారు ఏలూరు జిల్లా జీలుగుమిల్లికి చెందిన ఆంజనేయులు. ప్రస్తుతం పోలీస్ శాఖలో రిజర్వ్ సబ్-ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన, పట్టుదల వీడకుండా చదివి తాజాగా విడుదలైన ఫలితాలలో సివిల్ సబ్-ఇన్స్పెక్టర్ గా ఎంపికై మండల వ్యాప్తంగా అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. జీలుగుమిల్లికి చెందిన ఆంజనేయులు కష్టపడే తత్వంతో పోలీస్ శాఖలో చేరి, మొదట రిజర్వ్ సబ్-ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టారు. అయితే, సివిల్ ఎస్ఐ కావాలనే తన ఉన్నత ఆశయాన్ని ఆయన వదల్లేదు. విధి నిర్వహణలో బిజీగా ఉంటూనే, నిరంతర సాధనతో పరీక్షలకు సిద్ధమయ్యారు. తాజాగా వెలువడిన ఎస్ఐ ఫలితాలలో ఆయన సివిల్ సబ్-ఇన్స్పెక్టర్గా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు. ఆర్ఎస్ఐ నుండి సివిల్ ఎస్ఐగా ఉన్నత స్థానానికి చేరుకున్న ఆంజనేయులును మండల ప్రజలు, తోటి పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు మీడియా మిత్రులు ఘనంగా అభినందిస్తున్నారు. ఆయన సాధించిన ఈ విజయం స్థానిక యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు. కష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని ఆంజనేయులు ఈ సందర్భంగా నిరూపించారు.

వలవల మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో ఘనంగా యశ్వంత్ పుట్టినరోజు వేడుకలు

తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 9 (ప్రజా వీక్షణం)

తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) ఆధ్వర్యంలో ఆయన పిఏ ఆలపాటి యస్వంత్ పుట్టినరోజు వేడుకలను స్థానిక తెదేపా కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పుష్ప గుచ్చం, శాలువాతో ఘనంగా సత్కరించారు. వలవల మల్లికార్జునరావు (బాబ్జి)కేక్ కత్తిరించి యశ్వంత్ కు తినిపించారు. ముందుగా నియోజకవర్గానికి చెందిన పలువురు తెదేపా నాయకులు యశ్వంత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాట్ల జగన్నాథరాజు, ఎరుబండి సతీష్, ముప్పిడి రమేష్, సూరిబాబు, పాతూరి రాంప్రసాద్ చౌదరి, కిలపర్తి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

పుళ్ళ గ్రామంలో ఖేత్ బచావో అభియాన్ పై రైతులకు అవగాహన కార్యక్రమం

- రైతులకు సలహాలు, సూచనలు అందజేసిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 9 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్న గూడెంలోని కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో భీమడోలు మండలం పూళ్ల గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఇ.రేఖ (ఉద్యాన), డాక్టర్ ఎ.దేవివర ప్రసాద్ రెడ్డి (ఫిషరీస్) మాట్లాడుతూ భూసార సంరక్షణ, పచ్చిరొట్ట ఎరువులు, పంటల దిగుబడి పెంపొందించుకోవడానికి అవసరమైన పలు కీలక అంశాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. రసాయన ఎరువులను మితిమీరి వాడకుండా, పంటలకు అవసరమైన మేరకే సమతుల్య పద్ధతిలో ఎలా ఉపయోగించాలో రైతులకు తెలియజేశారు. నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి భూసార పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని, రైతులు భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులను వేసుకోవాలని సూచించారు. సమగ్ర వ్యవసాయ వ్యవస్థలు రైతులకు సుస్థిర ఆదాయాన్ని అందించే అత్యుత్తమ మార్గమని తెలిపారు. భూమి ఉత్పాదకతను పెంచే జీవ ఎరువులు, సేంద్రీయ ఎరువుల ప్రాముఖ్యతను, వాటి వల్ల కలిగే దీర్ఘకాలిక ప్రయోజనాలను రైతులకు సవివరంగా తెలియజేశారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో హేమ, దీపిక, భాను, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో భారీగా తాహసిల్దార్ల లకు స్థాన చలనం..

దేవరకద్ర జూన్ 9 ప్రజావి క్షణం

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 25 మంది తాహసిల్దార్ లను బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబ్నగర్ జిల్లాలో పనిచేస్తున్న రాజీవ్ రెడ్డి, నాగర్ కర్నూల్, కే గాయత్రి, హెచ్ రాజగోపాల్, కే కిషోర్ కుమార్, కే దీపిక నారాయణపేట జిల్లాకు బదిలీ అయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్న వెంకటేష్ వనపర్తి జిల్లాకు, సుజాతమ్మ, హరేందర్ రెడ్డి శీను,సుదర్శన్ రెడ్డి మహబూబ్నగర్ కు, వనపర్తి జిల్లాలో పనిచేస్తున్న కుర్చీల రవీందర్ తిలక్ కుమార్ రెడ్డి, లక్ష్మీకాంత్ కె శ్రీనివాస్ జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీ కాగా, దుబ్బాక పరమేశ నాగర్కర్నూల్ జిల్లాకు, బదిలీ అయ్యారు. నారాయణపేట జిల్లాలో పనిచేస్తున్న వాసుదేవరావు జోగులాంబ గద్వాల జిల్లాకు, జై బాలరాజు మహబూబ్నగర్ జిల్లాకు, రామకృష్ణ, చింతల రవి, పుష్పలత నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీ అయ్యారు. గద్వాల జిల్లాలో పనిచేస్తున్న వేణుగోపాల్ రెడ్డి, కరుణాకర్, ఎస్.కె నదీమ్, వనపర్తి జిల్లాకు బదిలీ కాగా ఇది విమోచన నారాయణపేట జిల్లాకు బ దిలి అయ్యారు.

నైరుతి ఆగమనంతో పలకరించిన తొలకరి

- హైదరాబాద్ నగరంలో ఉరుములతో భారీ వర్షం

- ఎప్పటిలాగే లోతట్టు ప్రాంతాలు జలమయం

- అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక

హైదరాబాద్,జూన్9 (ప్రజా వీక్షణం)

తొలకరి పలకరించింది. నైరుతి ప్రవేశంతో హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురిసింది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. నగరంలో పలు చోట్ల ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలుల తీవ్రతకు రామ్నగర్లోని వీఎస్టీ రోడ్డులో భారీ వృక్షం నేలకొరిగింది. అలాగే, హైదర్గూడలోనూ ఓ భారీ వృక్షం నేలకొరగడంతో ట్రాఫిక్జామ్ ఏర్పడింది. పలుచోట్ల రహదారులపై వర్షం నీరు చేరింది. ముషీరాబాద్లో ఈదురుగాలులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. భాగ్యనగరంలో భారీ వర్షం కురుస్తోండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. సిటీలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతోండటంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లపై భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా లోతట్టు కాలనీలు, ప్రధాన రహదారులు, కూడళ్లలో నీరు చేరడంతో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. పంజాగుట్ట, ఖైరతాబాద్, బంజారాహిల్స్, యూసఫ్గూడ, టోలీచౌకి, ఫిలింనగర్, అమీర్పేట్, ఎస్సార్నగర్, ఎర్రగడ్డ, సనత్నగర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. పలు ప్రాంతాల్లో వాహనాలు నెమ్మదిగా సాగుతుండగా, కొన్ని చోట్ల ట్రాఫిక్ జాం అయింది. కార్యాలయాలు, విద్యాసంస్థల నుంచి ఇళ్లకు వెళ్లే ప్రజలు వర్షం కారణంగా ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ సిబ్బంది అప్రమత్తమయ్యారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని, వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు సూచిస్తున్నారు. వాతావరణ శాఖ అధికారులు మరికొన్ని గంటల పాటు నగరంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలు, చెట్లు, నీటితో నిండిన ప్రాంతాల వద్ద జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భారీ వర్షాల ప్రభావంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తెలంగాణలో బుధవారం కూడా పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్ జిల్లాల్లో నేడు అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 40 నుంచి 50కి.మీ వేగంతో ఈదురుగాలులతో వర్షాలు పడొచ్చని పేర్కొంది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ జిల్లాలకు మోస్తరు వర్ష సూచన ఉన్నట్లు తెలిపిన వాతావరణ శాఖ అధికారులు.. కామారెడ్డిలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే, బుధవారం వికారాబాద్, మహబూబ్నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

బాసర గోదావరిలో ముగ్గురి గల్లంతు

గజ ఈతగాళ్ల సాయంతో మృతదేహాలు వెలికితీత

మృతులు హైదరాబాద్ వాసులుగా గుర్తింపు

నిర్మల్,జూన్9 (ప్రజా వీక్షణం)

నిర్మల్ జిల్లా బాసరలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సోదరులు గోదావరి నదిలో పుణ్యస్నానం చేస్తూ మంగళవారం గల్లంతయ్యారు. సాయంత్రం వారి మృతదేహాలు బయట పడ్డాయి. ఈ ఘటనతో వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ఘటనపై బాసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్లోని కాచిగూడ చప్పల్ బజార్ ప్రాంతానికి చెందిన కుటుంబ సభ్యులు బాసరలోని జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనం కోసం ఇవాళ వచ్చారు. దర్శనానికి ముందు గోదావరి నదిలో పుణ్యస్నానం చేస్తుండగా ముగ్గురు సోదరులు నీటిలో మునిగిపోయారు. మాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ బృందాలు, గజ ఈతగాళ్లతో రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టాయి. కొన్ని గంటల పాటు గాలించాక.. ముగ్గురి మృతదేహాలను వెలికితీశారు గజ ఈతగాళ్లు. మృతులను చెందిన చంద్రశేఖర్ (38), రామచందర్ (36), మల్లేశ్ కుమార్ (31)గా గుర్తించారు. ముగ్గురూ సొంత అన్నదమ్ములేనని అధికారులు తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సోదరులు ఒకేసారి మృతిచెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన బాసర, కాచిగూడలో తీవ్ర విషాద ఛాయలు నింపగా, స్థానికులను కూడా కలచివేసింది. గోదావరి నదిలో స్నానాలు చేసే సమయంలో భక్తులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, లోతైన ప్రాంతాలకు వెళ్లవద్దని పోలీసులు సూచించారు.

ఓజి గంజాయి స్మగ్లింగ్ ముఠా బట్టబయలు

- జూనియర్ ఆర్టిస్ట్ దొడ్డి సూరి కళ అరెస్ట్

హైదరాబాద్,జూన్9(ఆర్ఎన్ఎ):

హైదరాబాద్‌లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణా నెట్‌వర్క్‌ను ఈగల్ ఫోర్స్ తెలంగాణ, కస్టమ్స్ విభాగం, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సంయుక్తంగా ఛేదించాయి. బ్యాంకాక్- ఇండియా మార్గంలో సాగుతున్న ఓజి గంజాయి స్మగ్లింగ్ ముఠాను బట్టబయలు చేసి కీలక నిందితులను గుర్తించారు. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన జూనియర్ ఆర్టిస్ట్ దొడ్డి సూరి కళను శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు అరెస్ట్ చేశారు. ఆమె వద్ద నుంచి 2.15 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న సమయంలో కస్టమ్స్ అధికారులు తనిఖీలు నిర్వహించగా ఈ డ్రగ్స్ బయటపడ్డాయి. కేరళకు చెందిన చల్లిల్ పుత్తన్‌పురయిల్ నష్షీద్ అలియాస్ అలెక్స్ ఈ ముఠాకు ప్రధాన సూత్రధారిగా ఉన్నట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. మహిళా జూనియర్ ఆర్టిస్టులను లక్ష్యంగా చేసుకుని ఒక్కో ట్రిప్‌నకు రూ.20 వేల వరకు పారితోషికం ఇస్తామని ఆశ చూపించి వారిని డ్రగ్స్ రవాణాకు వినియోగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల విచారణలో మరికొన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2026 మార్చిలో సూరి కళ మొదటిసారి బ్యాంకాక్‌కు వెళ్లి అక్కడి నుంచి గంజాయిని తీసుకువచ్చి చెన్నైలో ముఠా సభ్యులకు అప్పగించినట్లు తేలింది. అనంతరం ఏప్రిల్ 2026లో మరోసారి బ్యాంకాక్ వెళ్లి మాదకద్రవ్యాలను భారత్‌కు తీసుకువచ్చి హైదరాబాద్‌లో అందజేసినట్లు గుర్తించారు. జూన్ 2026లో మూడోసారి అదే తరహా ప్రయత్నం చేస్తుండగా శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు.. జూనియర్ ఆర్టిస్ట్ దొడ్డి సూరి కళను పట్టుకున్నారు. దీంతో అంతర్జాతీయ స్మగ్లింగ్ నెట్‌వర్క్ కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ముఠాలో రాజు బిస్వాస్ అనే వ్యక్తి కూడా కీలక పాత్ర పోషించినట్లు దర్యాప్తులో తేలింది. అలాగే గంగా భవాని, గౌరి అనే మరో ఇద్దరు మహిళలను కూడా బ్యాంకాక్‌కు పంపించి గంజాయి రవాణా చేయించినట్లు అధికారులు గుర్తించారు. మహిళా ఆర్టిస్టులను ఎరగా వేసుకుని అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్ నిర్వహిస్తున్న ఈ ముఠాపై అధికారులు మరింత సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. ఈ నెట్‌వర్క్‌కు సంబంధించిన మరికొంతమంది సభ్యులు, ఆర్థిక లావాదేవీలు, విదేశీ సంబంధాలపై విచారణ కొనసాగుతోంది. 2.15 కిలోల క్షఉ గంజాయి స్వాధీనం కావడంతో పాటు అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్‌కు సంబంధించిన కీలక ఆధారాలు కూడా లభించినట్లు అధికారులు తెలిపారు.

గ్రేట్ నికోబార్ ఎయిర్‌పోర్ట్‌కు కేంద్రం అనుమతి

- మలక్కా జలసంధికి అతిసమీపంలో జీఎన్ఐ ప్రాజెక్టు

న్యూఢిల్లీ,జూన్9(ఆర్ఎన్ఎ):

గ్రేట్ నికోబార్ ఎయిర్‌పోర్ట్‌కు కేంద్రం అనుమతులు ఇచ్చింది. రూ.13వేల కోట్లతో పౌర-సైనిక విమానాశ్రయాన్ని నిర్మించనుంది. ఐఎన్ఎస్ బాజ్ వద్ద ఇప్పటికే ఉన్న నావికాదళ విమానాశ్రయాన్ని విస్తరించే ఆలోచనను పక్కనపెట్టింది. పర్యావరణపరంగా వైవిధ్యమైన ద్వీపంలో రూ.81వేల కోట్లతో ప్రకటించిన గ్రేట్ నికోబార్ ఐలాండ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఇప్పటికే రాజకీయ దుమారం రేపుతోంది. ఈక్రమంలోనే ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం గమనార్హం. పౌర, సైనిక అవసరాలు తీరేలా గలాథియా బే సమీపంలోని చింగెన్ వద్ద ఈ ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించనున్నట్లు తెలుస్తోంది. భౌగోళిక పరిమితుల వల్ల ఇప్పటికే ఉన్న ఐఎన్ఎస్ బాజ్ ఎయిర్‌స్టేషన్ వద్ద రన్‌వేను విస్తరించేందుకు దీర్ఘకాలికంగా ఉన్న ప్రణాళికను పక్కనపెట్టాల్సి వచ్చింది. రానున్న ఐదేళ్లలో దీని నిర్మాణం పూర్తికావొచ్చని సమాచారం. నికోబార్ దీవి మలక్కా జలసంధికి అతిసమీపంలో ఉండటంతో జీఎన్ఐ ప్రాజెక్టు వ్యూహాత్మక ప్రాధాన్యం సంతరించుకుందని రక్షణరంగ వర్గాలు వివరించాయి. జలసంధికి సమీపంలోనే యుద్ధ నౌకలు, వైమానిక సదుపాయాలు ఉండటం నిఘాకు ఎంతో కీలకం కానుందన్నాయి. చైనాకు చెందిన 80 శాతం చమురు, 70 శాతం సహజవాయువు మలక్కా జలసంధి మీదుగా రవాణా అవుతుందని వెల్లడించాయి.రూ.81వేల కోట్ల గ్రేట్ నికోబార్ ఐలాండ్ (ఉఔఎ) డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కింద తలపెట్టిన మౌలిక సదుపాయాల్లో ఎయిర్‌పోర్ట్ ఒకటి. అండమాన్ నికోబార్ ఐలాండ్‌ను ఆర్థిక, వ్యూహాత్మక హబ్‌గా మార్చే లక్ష్యంతో కేంద్రం ఈ ప్రాజెక్ట్‌ను ముందుకుతీసుకువచ్చింది. ఈ ప్రాజెక్టును విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఇది దేశ సహజ, గిరిజన వారసత్వ సంపదకు వ్యతిరేకంగా ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల 160 చదరపు కిలోమీటర్ల మేర లక్షల చెట్లను నరికివేయాల్సి వస్తుందని, ఇది అభివృద్ధి అనే ముసుగులో జరుగుతున్న విధ్వంసమని మండిపడ్డారు.

స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై రాజకీయాలా?

- వైసిపి తీరుపై మండిపడ్డ ఎంపి కలిశెట్టి

విశాఖపట్నం,జూన్9 (ప్రజా వీక్షణం)

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్రమాద ఘటనపై వైసీపీ వ్యవహరిస్తున్న తీరు పట్ల విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మండిపడ్డారు. నాడు ఎల్‌జీ పాలిమర్స్ బాధితులను గాలికొదిలేసిన వైసీపీ.. నేడు స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై శవ రాజకీయాలు చేయడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. ఈ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం, శాశ్వత ఉద్యోగం ఇచ్చిన మానవతా ప్రభుత్వం ఈ కూటమి సర్కారు అని తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో పారిశ్రామిక రక్షణ గాల్లో దీపమైతే.. నేడు బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్ పరం కాకుండా కాపాడేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అహర్నిశలూ శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన దురదృష్టకర ప్రమాదాన్ని కూడా రాజకీయ లబ్ది కోసం వాడుకుంటూ, ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న శవరాజకీయాలను ఈ సందర్భంగా ఆయన ఖండించారు. వైసీపీ ఐదేళ్ల తుగ్లక్ పాలనలోని పారిశ్రామిక నిర్లక్ష్యాన్ని గుర్తు చేస్తూ.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమంతోపాటు స్టీల్ ఎ÷-లాంట్ మనుగడ కోసం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందని ఆయన వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎల్‌జీ పాలిమర్స్ గ్యాస్ లీకేజీ ఉదంతాన్ని ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వివరించారు. ఆ సమయంలో సీఎం వైఎస్ జగన్ వ్యవహరించిన తీరును ఆయన ఎండగట్టారు. అందుకు భిన్నంగా ప్రస్తుతం కూటమి సర్కార్ స్పందించిందని గుర్తు చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మిక సోదరుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ప్రకటించిన పరిహారం దేశ పారిశ్రామిక చరిత్రలోనే ఒక రికార్డు అని అభివర్ణించారు. ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారాన్ని ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి వివరించారు. ?ఇంతటి ఉదారతతో కార్మిక లోకానికి అండగా నిలిచిన కూటమి ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి.. వైసీపీ నేతలు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని ఎంపీ కలిశెట్టి నిప్పులు చెరిగారు.

రామమ్మగూడెంలో కొమరం భీమ్, అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ!

- అట్టహాసంగా విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు శీలం వెంకటేశ్వర రావు

- పూర్తి ఏర్పాట్లతో అండగా నిలిచిన కూటమి నేత పూసం అంజిబాబు

టి.నర్సాపురం జూన్ 9(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండలంలోని రామమ్మగూడెం (ఏపిగుంట పంచాయతీ) గ్రామంలో ఆదివాసి పోరాట యోధుడు కొమరం భీమ్, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, టీడీపీ సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వర రావుతో కలిసి ఈ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో టీడీపీ సీనియర్ నేత శీలం వెంకటేశ్వర రావు మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకే వేదికపై కొమరం భీమ్, అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించు కోవడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం. నాడు కొమరం భీమ్ గిరిజనుల హక్కుల కోసం పోరాడితే, అంబేద్కర్ వాటికి రాజ్యాంగబద్ధమైన రక్షణ కల్పించారు. కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నేతృత్వంలో ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. 'జల్-జంగల్-జమీన్' నినాదంతో కొమరం భీమ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని ఎమ్మెల్యే కొనియాడారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి, విద్యా, ఉపాధి అవకాశాల పెంపునకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమం ఇంతటి భారీ ఎత్తున విజయవంతం కావడానికి కూటమి సీనియర్ నాయకులు పూసం అంజిబాబు ప్రధాన కారణం. విగ్రహాల ఏర్పాటు దగ్గరి నుండి, గిరిజన సంస్కృతి ప్రతిబింబించేలా సభను తీర్చిదిద్దడం వరకు ఆయనే స్వయంగా ముందుండి నడిపించారు. ఆయన చేసిన కృషిని ఎమ్మెల్యే, శీలం వెంకటేశ్వర రావు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సభకు విచ్చేసిన వారందరికీ అంజిబాబు ఆధ్వర్యంలో ఘనంగా విందు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలో పలువురు కూటమి, ఆదివాసి సంఘాల నేతలు పాల్గొన్నారు: ముఖ్య అతిథులు: బొరగం శ్రీనివాస్ (ట్రైకార్ చైర్మన్), కొవ్వాసు జగదీశ్వరి (శాప్ డైరెక్టర్), కాకి లక్ష్మి (ఎస్టీ కమిషన్ మెంబర్), పొట్టా రామారావు (పోలవరం ఏఎంసీ చైర్మన్). స్థానిక నాయకులు: కాల్నిడీ వాసు (మండల తెలుగు యువత అధ్యక్షుడు), సాధనాల బూసి బాబు (ఏపీగుంట పంచాయతీ అధ్యక్షుడు), కురసం సారమ్మా (మాజీ ఎంపీటిసి), మొడియం శ్రీనివాస్ (ఆదివాసి జేఏసీ వైస్ చైర్మన్), కొవ్వాసు శ్రీనివాస్, సోదెం ముక్కయ్య మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత పారదర్శక బదిలీలతో పోలీసులకు ఊరట

- జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఆదేశాలతో కౌన్సిలింగ్

- హర్షం వ్యక్తం చేసిన కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలు

ఏలూరు, జూన్ 9:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా బ్యూరో వెల్లడించింది.ఏలూరు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, మరియు ఏఎస్ఐ లెక్కింపునకు సంబంధించి నిర్వహించిన సాధారణ బదిలీల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ముగిసింది. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఆధ్వర్యంలో ఈ బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించి, సిబ్బందికి ఉత్తర్వులను అందజేశారు.గత ప్రభుత్వ నిబంధనలు, పరిపాలనా అవసరాలను దృష్టిలో ఉంచుకుంటూనే, సిబ్బంది వ్యక్తిగత, కుటుంబ సమస్యలకు ఈ బదిలీల్లో పెద్దపీట వేశారు.ముఖ్యంగా అనారోగ్య సమస్యలు, కుటుంబ బాధ్యతలను పరిగణనలోకి తీసు కున్నారు. పిల్లల చదువులకు ఇబ్బంది కలగకుండా అనుకూలమైన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇచ్చారు.ఎలాంటి సిఫార్సులకు తావులేకుండా, అర్హులైన సిబ్బంది అందరికీ సమాన అవకాశాలు కల్పించారు."సిబ్బంది మానసిక ప్రశాంతతతో పనిచేసినప్పుడే పోలీసింగ్ మరింత సమర్థవంతంగా సాగుతుంది. వారి సమస్యలను గుర్తించి, పారదర్శకంగా బదిలీలు చేపట్టడం జరిగిందని ." కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ (జిల్లా ఎస్పీ) తెలిపారు.సుదీర్ఘ కాలంగా బదిలీల కోసం ఎదురు చూస్తున్న సిబ్బందికి, ఎస్పీ తీసుకున్న ఈ నిర్ణయం తీవ్ర ఊరటనిచ్చింది. పైరవీలకు తావులేకుండా, పూర్తి పారదర్శకంగా, కౌన్సిలింగ్ పద్ధతిలో బదిలీ ఉత్తర్వులు అందజేయడం పట్ల కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు మరియు ఏఎస్ఐలు జిల్లా ఎస్పీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు మంత్రి పరామర్శ అండగా ఉంటామని వాసంశెట్టి హామీ

విశాఖపట్నం,జూన్ 9 (ప్రజా వీక్షణం)

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద ఘటనలో గాయపడిన వారిని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ పరామర్శించారు. మంగళవారం)ఉదయం షీలానగర్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో క్షతగాత్రులను మంత్రి పరామర్శించి.. వారి ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘటన దురదృష్టకరమైనదన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారిలో ముగ్గురు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిని పరామర్శించానని.. మెరుగైన వైద్య చికిత్స అందుతోందని తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.25 లక్షలు... గాయపడిన వారికి పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు చెప్పారు. కార్మిక సంఘాల నేతలు చేస్తున్న ఆరోపణలో నిజం లేదని స్పష్టం చేశారు. ప్రమాద ఘటన జరిగినప్పుడు కార్మికులు అవసరమైన సంఖ్యలోనే ఉన్నారని వెల్లడించారు. స్టీల్ ఎ÷-లాంట్‌లో క్రమం తప్పకుండా తనిఖీలు జరిగాయన్నారు. వాసంశెట్టి సుభాశ్ పేర్కొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

మోహన్ నాయక్ ఆస్తులు వందకోట్లకు పైగానే

- ఆర్అండ్బీ ఈఎన్సీ మోహన్ నాయక్ ఇంట్లో సోదాలు

- భారీగా బంగారం, నగదు, ఆస్తులు గుర్తించిన ఎసిబి

- కిలో బంగారం, 60 లక్షల నగదు స్వాధీనం

హైదరాబాద్,జూన్9 (ప్రజా వీక్షణం)

ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో రోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్అండ్బీ) ఈఎన్సీ మోహన్ నాయక్ నివాసంతో పాటు ఆయనకు సంబంధించిన పలు ప్రాంతాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు విస్తృత స్థాయిలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఉదయం నుంచి తనిఖీలు

కొనసాగాయి. మోహన్ నాయక్ ఈఎన్సీ హోదాలో ఉన్న సమయంలో వందల కోట్ల రూపాయల విలువైన ఆస్తులను కూడబెట్టినట్లు ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో హైదరాబాద్తో పాటు పలు ప్రాంతాల్లో మొత్తం 11 చోట్ల ఏకకాలంలో దాడులు చేపట్టారు. మియాపూర్ లోని ఓ గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న విల్లా నంబర్-98లో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏసీబీ బృందాలు సోదాలు నిర్వహించాయి. భద్రతా కారణాల దృష్ట్యా అధికారుల అనుమతి లేకుండా ఎవరినీ లోపలికి అనుమతించ లేదు. సోదాల సందర్భంగా పలు కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు, నగదు, బంగారు ఆభరణాలను అధికారులు గుర్తించినట్లు సమాచారం. ప్రాథమిక సమాచారం ప్రకారం.. రోడ్ల నిర్మాణాలకు సంబంధించిన టెండర్ల కేటాయింపుల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు మోహన్ నాయక్పై గతంలోనే పలు ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా కాంట్రాక్టర్లకు టెండర్లు కేటాయించే పక్రియలో అక్రమాలకు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఏసీబీ విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.సోదాలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి లెక్కలు, స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువపై అధికారిక వివరాలు వెల్లడించాల్సి ఉంది. సాయంత్రం వరకు ఈ తనిఖీలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. సోదాలు పూర్తయిన అనంతరం కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ వెల్లడించనున్నారు. మోహన్ నాయక్ ఇంటితోపాటు 15 ప్రాంతాల్లోని ఆయన బంధువుల నివాసాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. అతడి ఇంట్లో 20కి పైగా విదేశీ మద్యం సీసాలను గుర్తించారు. మంగళవారం ఉదయం నుంచి తనిఖీలు కొనసాగుతున్నాయని, సోదాలు పూర్తయిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు. మోహన్ నాయక్ ఇంట్లో చేపట్టిన తనిఖీల్లో రూ.60లక్షల నగదు గుర్తించినట్లు ఏసీబీ జాయింట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. కిలో బంగారు నగలు, 13 బంగారు బిస్కెట్లు గుర్తించినట్లు తెలిపారు. హైదరాబాద్, నిజామాబాద్లో ఇళ్ల స్థలాల పత్రాలు గుర్తించామని తెలిపారు. మరోవైపు, మోహన్ నాయక్ కార్యాలయంలోనూ ఏసీబీ సోదాలు జరిపింది. ఎర్రమంజిల్లోని కార్యాలయంలో పలు ఫైళ్లను తనిఖీ చేస్తున్నారు. అక్కడి అధికారుల నుంచి కూడా వివరాలు సేకరిస్తున్నారు. అతడి ఆస్తుల విలువ రూ.100 కోట్లకు పైనే ఉంటుందని ఏసీబీ అంచనా వేస్తోంది.



పెరుగుతున్న ధరలతో మధ్యతరగతి అధోగతి

- ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలి

- 14 రకాల నిత్యావసరాలు అందచేయాలి

- సివిల్ సప్లై కార్యలయం ఎదుట ఐద్వా ధర్నా

హైదరాబాద్,జూన్9 (ప్రజా వీక్షణం)

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటు 14 రకాల నిత్యావసర సరుకులను అందించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్లోని సివిల్ సప్లై కార్యాలయం ఎదుట ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఆర్. అరుణజ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లు లక్ష్మి మాట్లాడుతూ, 2014 ఎన్నికల సమయంలో బీజేపీ అధికారంలోకి వస్తే నిత్యావసర వస్తువుల ధరలను తగ్గిస్తామని హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ధరల పెరుగుదలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు, పాఠశాల ఫీజులు నిరంతరం పెరుగుతున్నాయని, దీంతో సామాన్య ప్రజల జీవనం మరింత భారంగా మారిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ధరల పెరుగుదల కారణంగా కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1 కోటి 5 లక్షల 42 వేల 188 బీపీఎల్ రేషన్ కార్డులు ఉన్నాయని, వాటి పరిధిలో 3 కోట్ల 39 లక్షల 96 వేల 239 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి వ్యక్తికి ఆరు కిలోల బియ్యం మాత్రమే అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆహార భద్రతను బలోపేతం చేయాలంటే బియ్యంతో పాటు పప్పులు, వంటనూనెలు, మొక్కజొన్నలు, చక్కెర, కారం, పసుపు, జీలకర్ర, పామాయిల్, కొబ్బరి నూనె, ఆవాలు, జొన్నలు, పల్లీలు, సబ్బులు వంటి మొత్తం 14 రకాల నిత్యావసర సరుకులను రేషన్ షాపుల ద్వారా

పంపిణీ చేయాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల అనేక కుటుంబాలు పోషకాహారాన్ని తీసుకోలేకపోతున్నాయని, ముఖ్యంగా మహిళల్లో రక్తహీనత సమస్య అధికమవుతోందని మల్లు లక్ష్మి ఆందోళన వ్యక్తం చేశారు. సరైన పోషకాహారం అందక చిన్నారులు కూడా ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆహార భద్రతా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేసేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఐద్వా డిమాండ్ చేసింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఆశలత, కె. నాగలక్ష్మి, పి. శశికళ, వై. వరలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బట్టుపల్లి అనూరాధతో పాటు మహిళా నాయకులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ దుర్ఘటన బాధాకరం

ఘటనపై ముగ్గురు నిపుణులతో కమిటీ ఏర్పాటు

బాధితులను పరామర్శించిన డిప్యూటి సిఎం పవన్

విశాఖపట్నం,జూన్9 (ప్రజా వీక్షణం)

విశాఖ ఉక్కు కర్మాగారంలో మెటల్ లిక్విడ్ లాడిల్ పేలి ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మంగళవారం విశాఖకు చేరుకున్న ఆయన, మొదట ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. అనంతరం స్టీల్ ఎ÷-లాంట్ పరిధిలోని ప్రమాద స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, యాజమాన్యంతో మాట్లాడారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఘోర ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు కోసం ముగ్గురు నిపుణులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, త్వరలోనే ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆస్పత్రిలో ఉన్న క్షతగాత్రుల వైద్య ఖర్చులన్నింటినీ ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ పవన్ కల్యాణ్ కీలక ప్యాకేజీని ప్రకటించారు. ప్రమాదంలో మరణించిన రెగ్యులర్ ఉద్యోగుల కుటుంబాలకు రూ. 1.72 కోట్లు, కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు రూ. 45.75 లక్షల పరిహారంతో పాటు, మృతుల కుటుంబాలకు అదనంగా రూ. 25 లక్షల సహాయం అందజేస్తామన్నారు. అంతేకాకుండా, స్టీల్ ఎ÷-లాంట్ ఉద్యోగులు, కార్మికులు ఎవరూ నివాసాల గురించి ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రతి కార్మికుడు తమ రిటైర్మెంట్ వరకు స్టీల్ ఎ÷-లాంట్ క్వార్టర్స్ లోనే కొనసాగేలా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

స్టీల్ ప్లాంట్ బాధితుకలు అండగా ఉంటాం

బాధిత కుటుంబాలకు లోకేశ్ పరామర్శ

అధికారుల నుంచి ప్రమాద వివరాలు ఆరా

విశాఖపట్నం,జూన్9 (ప్రజా వీక్షణం)

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధిత కుటుంబాలను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. మంగళవారం ఉదయం కేజీహెచ్ ఆస్పత్రికి చేరుకున్న మంత్రి.. మార్చురీలో ఎంతమంది ఉన్నారనే దానిపై జాయింట్ కలెక్టర్ విద్యాధరిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో చనిపోయిన ఎమినిది మంది బంధువులను పరామర్శించారు. వారి నుంచి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆపై సెవెన్ హిల్స్ ఆస్పత్రికి మంత్రి వెళ్లారు. స్టీల్ ఎ÷-లాంట్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సెవెన్ హిల్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సూరిబాబు, పైడిరాజు, పి.శ్రీనివాసరావు ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని, ఆసుపత్రిలో అందుతున్న చికిత్సను వైద్యులను అడిగి తెలుసుకున్నారు . అనంతరం గాయపడిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని లోకేశ్ చెప్పారు. మంత్రి లోకేశ్తో పాటు కేంద్రమంత్రి భూపతి రాజు, హోంమంత్రి అనిత, ఎంపీ భరత్, పల్లా శ్రీనివాసరావు.. వాసంసెట్టి బాధితులను పరామర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్లో ఘోర ప్రమాదం జరిగింది. లాడిల్ నుంచి ద్రవ ఉక్కు బకెట్లు కింద పడిపోయాయి. పలువురు కార్మికులపై ద్రవ ఉక్కు పడి అక్కడికక్కడే బూడిదయ్యారు. ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు మృతి చెందారు. మృతదేహాలు పూర్తిగా కాలిపోయి గుర్తుపట్టలేని విధంగా మారాయి. అటు ఎనిమిది మృతదేహాలను పోస్టుమార్టం కోసం కేజీహెచ్కు తరలించారు. మృతదేహాలను గుర్తించేందుకు మృతుల బంధువుల శాంపిల్స్ను తీసుకుని ల్యాబ్కు పంపిస్తామని వైద్యులు చెబుతున్నారు. డీఎన్ఏ పరీక్షలు పూర్తయ్యేందుకు నాలుగు రోజుల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ ప్రమాదంలో గాయపడిన వారు విశాఖలోని కిమ్స్, సెవెన్ హిల్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

దేశ ద్రోహులకు స్థానం లేదు

భారత్ ధర్మసత్రం కాదు

లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఉత్తర్ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

లక్నో,జూన్9 (ప్రజా వీక్షణం)

దేశ సంస్కృతి, సంప్రదాయాల పట్ల విశ్వాసం లేని వారికి భారతదేశం ఎంత మాత్రం ధర్మశాల కాదని ఉత్తర్ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. లఖ్నవూలో మంగళ వారంనాడు జరిగిన శ్రీరామకథా మహోత్సవం ముగింపు వేడుకలో ఆయన మాట్లాడుతూ, శ్రీరాముని ఆదర్శాలు యావద్దేశాన్ని ఏకం చేస్తున్నాయని చెప్పారు. 'భారతదేశం ఎంతమాత్రం ధర్మశాల కాదు. దేశ సంస్కృతి, వారసత్వం, విలువలను గౌరవించే వాళ్లు మాత్రమే ఇక్కడ గౌరవప్రదంగా జీవించవచ్చు. భారతదేశ స్ఫూర్తి, సంప్రదాయాలను అంగీకరించని వాళ్లకి ఇక్కడ స్థానం లేదు' అని యోగి ఆదిత్యనాథ్ అన్నారు. రామాయణ కాలానికి, నవీన భారతానికి మధ్య సారూప్యాన్ని వివరిస్తూ, దుష్టశక్తులు అధికారంలో ఉన్నప్పుడల్లా రాక్షసరాజు రావణాసురిడి కాలంలో ఏవిధంగా దుష్టశిక్షణ జరిగిందో అదే పునరావృత మవుతుందని అన్నారు. ÷ళిశంలోని జనాభా మార్పు కోసం జరుగుతున్న కుట్రలో భాగమే 'లవ్ జిహాద్' అని యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. రామాయణ కాలంలో కూడా ఖాళీగా ఉన్న భూములను మారీచుడు, ఖరదూషణాది రాక్షసులు దురాక్రమణ చేసేవారని, ల్యాండ్ జిహాద్కు పాల్పడేవారని అన్నారు. ప్రతి యుగంలోనే దుష్టశక్తులు ఉంటాయని, అయితే సత్యం, మతం పరిరక్షణకు శ్రీరాముడు ఏవిధంగా పాటుపడ్డారో అందరూ తెలుసుకుని కర్తవ్యబద్ధులుకావాలని, అంతా ఐక్యంగా నిలవాలని అన్నారు.

సెంచరీతో మెరిసిన రుతురాజ్ గైక్వాడ్

శ్రీలంక వేదికగా జరుగుతున్న ట్రై నేషనల్ ఏ సిరీస్‌లో రుతురాజ్ గైక్వాడ్ సెంచరీతో మెరిశాడు. ఐపీఎల్‌లో విధ్వంసం సృష్టించి నేషనల్ టీమ్‌లో సెలెక్ట్ అయిన వైభవ్ సూర్యవంశీ కేవలం 14 పరుగులకే అవుట్ కాగా.. రుతురాజ్ గైక్వాడ్ 101 పరుగులు చేశాడు. కెప్టెన్ తిలక్ వర్మ 60 పరుగులు చేయడంతో భారత్ – ఏ జట్టు 50 ఓవర్లలో 277/6 పరుగులు చేసింది. శ్రీలంక – ఏ విజయం సాధించాలంటే 278 పరుగులు చేయాల్సి ఉంది.ట్రై నేషనల్ ఏ సిరీస్‌లో ఐపీఎల్ విధ్వంసకర బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ నిరాశ పరిచాడు. ఐపీఎల్‌లో తన బ్యాట్‌తో విధ్వంసం సృష్టించిన ఈ 15 ఏళ్ల బుల్లి డైనమైట్ ఇంటర్నేషనల్‌లో తడబడ్డాడు. శ్రీలంక – ఏతో జరిగిన మ్యాచ్‌లో మూడు బౌండరీలు బాది 14 పరుగులకే పెవిలియన్ బాట పట్టాడు. రుతురాజ్ గైక్వాడ్ మాత్రం తన క్లాస్ ఇన్నింగ్స్‌తో సెంచరీ బాదాడు. శ్రీలంకలోని దంబుల్లా వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇండియా – ఏ కెప్టెన్ తిలక్ వర్మ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఐపీఎల్‌లో రాణించిన వైభవ్ సూర్యవంశీ, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, ప్రియాన్షు ఆర్య, ఆయుష్ బదోని ఉన్న యువ జట్టుపై భారీ అంచనాలే ఉన్నాయి. ప్రభ్‌సిమ్రాన్ సింగ్ – వైభవ్ సూర్యవంశీ ఓపెనర్లుగా వచ్చిన ఈ మ్యాచ్‌లో భారత్ ఆరంభంలోనే వికెట్ కోల్పోయింది. నాలుగో ఓవర్‌లో ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీ 12 బంతుల్లో 14 పరుగులు చేసి వికెట్ కోల్పోయాడు. ఆ వెంటనే 11 బంతుల్లో 2 పరుగులు మాత్రమే చేసిన ప్రభ్‌సిమ్రాన్ సింగ్ పెవిలియన్ బాట పట్టాడు. దాంతో భారత్ 16 పరుగులకే ఓపెనర్లు ఇద్దర్నీ కోల్పోయింది. ప్రియాన్ష్ ఆర్య – రుతురాజ్ గైక్వాడ్ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లారు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 53 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. 32 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 32 పరుగులు చేసిన ప్రియాన్ష్ రనౌట్ అయ్యాడు. దాంతో భారత్ 69 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయింది. మిడిలార్డర్‌లో వచ్చిన కెప్టెన్ తిలక్ వర్మ – రుతురాజ్ గైక్వాడ్ మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డారు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు ఏకంగా 150 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ క్రమంలోనే రుతురాజ్ గైక్వాడ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 114 బంతులు ఆడిన గైక్వాడ్ ఆరు ఫోర్లు, మూడు సిక్సర్లతో 101 పరుగులు చేసి అవుటయ్యాడు. ఆ వెంటనే 97 బంతుల్లో 60 పరుగులు చేసి తిలక్ వర్మ కూడా వికెట్ కోల్పోయాడు. ఆఖర్లో ఆయుష్ బదోనీ 18 బంతుల్లో 24, సూర్యాన్ష్ షెడ్జే 14 బంతుల్లో 26 పరుగులు చేయడంతో భారత్ 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 277 పరుగులు చేసింది.

టీమ్‌ఇండియా నుంచి సిరాజ్?ను తప్పించిన బీసీసీఐ

టీమ్‌ఇండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ విషయంలో బీసీసీఐ అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల్లో టీ20 జట్టుకు ఇటీవల సిరాజ్?ను ఎంపిక చేసింది. అయితే తాజాగా ఆ సిరీస్?ల నుంచి సిరాజ్?ను తప్పించింది. అంతర్జాతీయ క్రికెట్?లో వర్క్?లోడ్ మేనేజ్?మెంట్ కారణంగా అతడికి విశ్రాంతి కల్పించింది. అలాగే ఈ సిరీస్?ల్లో అతడి స్థానాన్ని ప్రసిద్ధ్ కృష్ణతో భర్తీ చేయనున్నట్లు పేర్కొంది. ఆ మేరకు అధికారికంగా ఓ ప్రకటన చేసింది. 'బీసీసీఐ వైద్య బృందం, టీమ్ యాజమాన్యం మధ్య జరిగిన చర్చల అనంతరం 'వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్'లో భాగంగా సిరాజ్‌కు కొంతకాలం విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. సుదీర్ఘమైన అంతర్జాతీయ సీజన్‌కు ముందు అతను పూర్తిగా కోలుకునేలా చూసేందుకు, ముందుజాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నారు' అని బీసీసీఐ స్టేట్?మెంట్?లో పేర్కొంది. తాజాగా అఫ్గాన్?తో ముగిసిన ఏకైక టెస్టు మ్యాచ్?లో సిరాజ్ ప్రదర్శన పేలవంగా ఉంది. ఈ టెస్టులో అతడు తొలి ఇన్నింగ్స్?లో 9 ఓవర్లు బౌలింగ్ చేసినా వికెట్ దక్కలేదు. ఇక రెండో ఇన్నింగ్స్?లో నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసి 1 వికెట్ పడగొట్టాడు. కాగా, రీసెంట్?గా జరిగిన టీజీ 20 క్రికెట్ లీగ్ వేలంలో మహ్మద్ సిరాజ్? భారీ ధర దక్కించుకున్నాడు. అతడిని వేలంలో రూ.14 లక్షలకు వరంగల్ వారియర్స్ కొనుగోలు చేసింది. ఈ వేలంలో అతడిది మూడో అత్యధిక ధర కావడం విశేషం. ఐర్లాండ్, ఇంగ్లాండ్??తో టీ20 సిరీస్?ల?కు భారత జట్టు : శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్, ఇషాన్ కిషన్, శివమ్ దూబే, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, ప్రసిద్ధ్ కృష్ణ

విలేకరిపై హర్మన్‌ప్రీత్ కౌర్ తీవ్ర ఆగ్రహం

జూన్ 12 నుంచి ఇంగ్లాండ్ వేదికగా మహిళల టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభం కానుంది. ఈ టోర్నీకి ముందు జరిగిన ప్రెస్ మీట్‌లో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. "ఇది మీకు చివరి ప్రపంచకప్ అవుతుందా?" అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు.. "నేను తప్పుకోవాలని మీరు కోరుకుంటున్నారా?" అంటూ ఎదురు ప్రశ్న వేశారు. 2025 వన్డే ప్రపంచకప్ గెలిచిన భారత్, ఈ టోర్నీలోనూ అంచనాలతో బరిలోకి దిగుతోందని, ఒత్తిడిని అధిగమించి రాణిస్తామని హర్మన్ ధీమా వ్యక్తం చేశారు. మరో నాలుగు రోజుల్లో మహిళల టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. జూన్ 12 నుంచి ఇంగ్లాండ్ వేదికగా ఈ టోర్నీ జరగనుంది. ఇందుకోసం ఇప్పటికే ఈ టోర్నీలో పాల్గొనే 12 జట్లూ అక్కడికి చేరుకుని.. సన్నాహకాలు ప్రారంభించాయి. హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమిండియా సైతం ముమ్మర సాధన చేస్తోంది. అయితే టోర్నీ ప్రారంభానికి ముందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో భారత కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్.. ఓ దశలో ఆగ్రహానికి గురయ్యారు. విలేకరి వేసిన ప్రశ్నకు ఆమె ఎదురు ప్రశ్న వేశారు. ఈ ప్రెస్ మీట్‌లో ఓ విలేకరి.. "ఈ టీ20 ప్రపంచకప్ మీకు చివరిది అవుతుందా" అని ప్రశ్నించాడు. ఈ ప్రశ్న హర్మన్‌కు కోపం తెప్పించింది. వెంటనే ఆమె.. "నేను తప్పుకోవాలని మీరు కోరుకుంటున్నారా" అని ఎదురు ప్రశ్న వేశారు. దీనికి సదరు విలేకరి బదులిస్తూ.. "మీ భవిష్యత్ ప్రణాళికల గురించి తెలుసుకునేందుకే ఈ ప్రశ్న అడిగా. టీ20 ఫార్మాట్ నుంచి తప్పుకునేందుకు టైమ్ కాలేదని తగ్గలేదు..



మరోసారి వివాదాల్లో బెన్ స్టోక్స్?

ఇంగ్లాండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్? మరోసారి వివాదాల్లో చిక్కుకున్నాడు. ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు నిబంధనలు ఉల్లంఘించి అర్ధరాత్రి నైట్‌క్లబ్‌కు వెళ్లాడు. అంతేకాకుండా నడిరోడుపై ఓ వ్యక్తితో గొడవపడ్డాడు. ఇది ఘర్షణకు దారి తీసింది. ఒకరినొకరు దాడి చేసుకున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఇది ఈబీసీ దృష్టిలో పడింది. దీంతో అతడిపై బోర్డు చర్యలు తీసుకునే అవకాశం ఉంది. న్యూజిలాండ్ జట్టు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. ఈ టూర్?లో ఇరుజట్లు 3 టెస్టులు ఆడాల్సి ఉంది. ఇందులో భాగంగా రీసెంట్?గా లార్డ్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఇంగ్లాండ్ విజయం సాధించింది. అయితే ఈ సిరీస్ నేపథ్యంలో ఆటగాళ్లు లేట్ నైట్? సమయాల్లో బయటకు వెళ్లడాన్ని నిషేధించింది. కానీ కెప్టెన్ స్టోక్స్?తో సహా బౌలర్ గస్ అట్కిసన్ గత ఆదివారం నిబంధనలు ఉల్లంఘించి లండన్?లోని ఓ నైట్?క్లబ్?కు వెళ్లారు. సోమవారం తెల్లవారుజామున తిరిగి వస్తుండగా ఈ ఇద్దరు క్రికెటర్లు సారాసెన్స్ అకాడమీకి చెందిన రగ్బీ ఆటగాడితో వాగ్వాదానికి దిగారు. మాటామాటా పెరగడంతో ఈ వివాదం ఘర్షణకు దారితీసింది. ఈ ఘర్షణలో క్రికెటర్లతో ఉన్న ఇంగ్లాండ్ బోర్డు సెక్యూరిటీ టీమ్?లోని ఒక సభ్యుడు గాయపడ్డాడు. అయితే స్టోక్స్ గానీ, అట్కిన్సన్ గానీ ఈ ఘర్షణలో గాయపడలేదని తెలిసింది. అయితే ఈ వివాదం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డ్ ఈ ఘటనపై విచారణ ప్రారంభించింది. అయితే ఈ ఘటనలో స్టోక్స్ గానీ, అట్కిన్సన్ గానీ ఆ రగ్బీ ఆటగాడిపై దాడి చేయలేదని ఇంగ్లాండ్ క్రికెట్ వర్గాలు తెలిపాయి.

పాక్‌లో తుపాకుల మధ్య ఆడాం.. భారత్‌లో ఆడలేమా?

బంగ్లాదేశ్ టీ20 కెప్టెన్ లిటన్ దాస్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీ బహిష్కరించడం పూర్తిగా బోర్డు పెద్దల నిర్ణయమేనని బంగ్లాదేశ్ టీ20 కెప్టెన్ లిటన్ దాస్ స్పష్టం చేశాడు. ఇందులో ఆటగాళ్ల పాత్ర ఏ మాత్రం లేదని చెప్పాడు. అధికారులను ఎంత కన్విన్స్ చేసినా వినలేదని తెలిపాడు.భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026ను బంగ్లాదేశ్ బహిష్కరించిన సంగతి తెలిసిందే. భద్రతాపరమైన కారణాలను సాకుగా చూపుతూ ఈ నిర్ణయం తీసుకుంది. ఐసీసీ ఎంత సర్ది చెప్పడానికి ప్రయత్నించినా.. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మొండి పట్టును వీడలేదు. పాక్ క్రికెట్ బోర్డును చూసుకొని భారత్‌తో కయ్యానికి దిగింది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ వ్యవహారంపై స్పందించిన లిటన్ దాస్.. ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. భారత్‌లో భద్రత లేదని చెప్పడం సరైన కారణం కాదని అభిప్రాయపడ్డాడు. పాకిస్థాన్‌లో తాము తుపాకుల మధ్య మ్యాచ్‌లు ఆడిన రోజులు ఉన్నాయని గుర్తు చేసుకున్నాడు.'బోర్డు పెద్దలు మాకు భారత్‌లో భద్రత లేదని చెప్పారు. అప్పుడు మేం వారితో మేమంతా పాకిస్థాన్‌లో తుపాకుల మధ్య ఆడాం కదా? ఇంతకన్నా ప్రమాదకరమైన పరిస్థితులు ఇంకేముంటాయి. పాకిస్థాన్‌లో ఆడినప్పుడు భారత్‌లో ఎందుకు ఆడలేం? అని అధికారులను మేం నిలదీసాం.'అని లిటన్ దాస్ చెప్పుకొచ్చాడు.అయితే ఇదే వ్యవహారంపై లిటన్ దాస్ గతంలో భిన్నమైన వ్యాఖ్యలు చేశాడు. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ.. 'మేం ప్రపంచకప్ ఆడుతామని మీరు అనుకుంటున్నారా? నాకు, నా జట్టుకు క్లారిటీ లేదు. నేనైతే సమాధానం చెప్పను. మీరు ఏం ప్రశ్న అడగాలనుకుంటున్నారో నాకు తెలుసు. దానికి సమాధానం చెప్పడం నాకు సురక్షితం కాదు'అని అన్నాడు.

క్రికెట్‌లో వింత రనౌట్..

ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా శ్రీలంక ఎ, ఇండియా ఎ జట్ల మధ్య మంగళవారం ప్రారంభమైన తొలి మ్యాచ్‌లోనే ఓ వింత రనౌట్ చోటుచేసుకుంది. భారత ఇన్నింగ్స్ సమయంలో వైభవ్ సూర్యవంశీ, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ తక్కువ పరుగులకే వెనుదిరిగిన తర్వాత ఇన్నింగ్స్‌ను నిలబెట్టే బాధ్యత ప్రియాన్ష్ ఆర్య, రుతురాజ్ గైక్వాడ్‌లపై పడింది. అయితే ఈ ఇద్దరు బ్యాటర్ల మధ్య చోటుచేసుకున్న ఓ చిన్న రన్నింగ్ మిక్స్–అప్ కారణంగా ప్రియాన్ష్ ఆర్య అనూహ్య రీతిలో రనౌట్ అయ్యాడు. ఈ ఔట్ క్రికెట్ అభిమానులను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేయడమే కాకుండా థర్డ్ అంపైర్ నిర్ణయంపై తీవ్ర చర్చకు దారితీసింది.ఈ విచిత్రమైన ఘటన భారత ఇన్నింగ్స్ 13వ ఓవర్లో జరిగింది. రుతురాజ్ గైక్వాడ్ బంతిని లాంగ్–ఆఫ్ వైపు ఆడి రెండో పరుగు కోసం ప్రియాన్ష్ ఆర్యను పిలిచాడు. పంజాబ్ కింగ్స్ బ్యాటర్ ప్రియాన్ష్ ఆర్య రెండో పరుగుకు అంగీకరించినప్పటికీ.. ఆ తర్వాత కాస్త సంకోచించాడు. ఈ తరుణంలో ఇద్దరు బ్యాటర్లు పిచ్‌పై ఒకే ఎండ్ వైపు పరిగెత్తారు. అయితే ప్రియాన్ష్ కంటే రుతురాజ్ గైక్వాడ్ క్రీజులోకి చేరుకున్నాడు. మరోవైపు ప్రియాన్ష్ ఆర్య క్రీజులోకి చేరే క్రమంలో శ్రీలంక వికెట్ కీపర్ నిరోషన్ డిక్వెల్లా కాలి కింద అతని బ్యాట్ ఇరుక్కుపోయింది.వికెట్ కీపర్ కాలు అడ్డుపడటంతో ప్రియాన్ష్ ఆర్య సకాలంలో క్రీజును అందుకోలేకపోయాడు. ప్రియాన్ష్ ఆర్య దురదృష్టవశాత్తూ రనౌట్ అవ్వడం భారత జట్టును దెబ్బతీసింది.

సన్‌రైజర్స్ లు కొత్త హెడ్ కోచ్!!?

ఐపీఎల్ 2027 సీజన్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది జరిగే ఐపీఎల్ కోసం కొత్త హెడ్ కోచ్‌ను నియమించాలనే ఆలోచనలో కావ్య మారన్ ఉందని జట్టు వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుత హెడ్ కోచ్ డానియల్ వెటోరి పనితీరు పట్ల సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే తదుపరి సీజన్ ప్రారంభానికి ముందే డానియల్ మెటోరిపై వేటు వేసి కొత్త హెడ్ కోచ్‌ను నియమించే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే అనుభవజ్ఞుడైన భారతీయ కోచ్‌తో చర్చలు జరుపుతోందని, ఈ వ్యవహారంపై ఇంకా ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని జట్టుకు చెందిన ఓ అధికారి మీడియాకు తెలిపారు.ఐపీఎల్ 2024 సీజన్‌కు ముందు బ్రియాన్ లారా స్థానంలో డానియల్ వెటోరి సన్‌రైజర్స్ హైదరాబాద్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు.

భారత్‌కు ఎలాంటి ఉపయోగం లేని మ్యాచ్

అఫ్ఘానిస్థాన్‌పై ఇన్నింగ్స్, 300 పరుగుల చారిత్రాత్మక విజయం సాధించినప్పటికీ టీమిండియాకు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్లు లభించలేదు. అఫ్ఘాన్ క్రికెట్ ప్రమోషన్ కోసం జరిగిన మ్యాచ్ కావడంతో దీనిని డబ్ల్యూటీసీ పరిధిలోకి చేర్చలేదు. ప్రస్తుతం 48.15 విన్నింగ్ పర్సంటేజ్‌తో పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉన్న భారత్.. ఫైనల్ రేసులో నిలవాలంటే రాబోయే 9 టెస్టుల్లో (శ్రీలంక, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్‌లు) కనీసం 7 మ్యాచ్‌లు గెలవాల్సి ఉంది.అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్ట్‌లో టీమిండియా రికార్డ్ విజయాన్ని అందుకుంది. 94 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే కని వినీ ఎరుగని విజయాన్ని కైవసం చేసుకుంది.

ప్రజావీక్షణం
దినపత్రిక

రామ్‌చరణ్ నటన మైండ్ బ్లోయింగ్

జగపతి బాబు పాత్ర అద్భుతంగా ఉంది
పెద్దిపై బన్నీ ప్రశంసలు

వివాదాల నడుమ బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతున్న 'పెద్ది'పై ప్రశంసలు కూడా పెద్ద ఎత్తున విన్పిస్తున్నాయి. ఇలాంటి టైమ్ లో అల్లు అర్జున్ చేసిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో రచ్చ చేస్తోంది. సినిమా విడుదలై ప్రేక్షకుల నుంచి స్పందన వస్తున్న వేళ, స్వయంగా సినిమా చూసిన బన్నీ తన అభిప్రాయాన్ని పంచుకోవడం ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. 'పెద్ది' చూసిన తర్వాత రామ్ చరణ్ నటన గురించి అల్లు అర్జున్ చేసిన వ్యాఖ్యలు మెగా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. బన్నీ తన పోస్ట్ లో చరణ్ పర్ఫార్మెన్స్ మైండ్ బ్లోయింగ్ గా ఉందని చెప్పారు, అలాగే చెర్రీ పెద్ది పాత్రలో ఇంటెన్స్ గా, సహజంగా, అద్భుతమైన ఫిజికల్ ట్రాన్స్ఫార్మేషన్ తో ఆకట్టుకున్నాడని, డ్యాన్స్ లో కనిపించిన గ్రేస్ అన్నీ కలిసి ఒక పూర్తి స్థాయి నటుడిగా చరణ్ ను మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు. ప్రతి అంశంలోనూ చరణ్ అద్భుతంగా రాణించాడని, ప్రస్తుతం అతడికి వస్తున్న ప్రశంసల్లో ప్రతి ఒక్కటి అతడు సంపాదించుకున్నవేనని చెప్పారు. తన సోదరుడి విజయాన్ని చూసి గర్వంగా ఉందని కూడా అల్లు అర్జున్ పేర్కొన్నారు. సినిమాలో కీలక పాత్ర పోషించిన జగపతి బాబు గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన నటన బలంగా నిలిచిందని చెప్పారు. అలాగే జాన్వీ కపూర్ తో పాటు మిగతా నటీనటులందరికీ అభినందనలు తెలియజేశారు. తెరపై కనిపించే నటీనటులే కాదు, సినిమా కోసం కష్టపడిన టెక్నీషియన్స్, నిర్మాతలు కూడా ప్రశంసలకు అర్హులని చెప్పారు. అయితే అల్లు అర్జున్ పోస్ట్ లో మరో ముఖ్యమైన అంశం దర్శకుడు బుచ్చిబాబు సానాపై చేసిన ప్రశంసలు. ప్రతి పాత్రను ఎలివేట్ చేస్తూనే రామ్ చరణ్ పాత్రను మరింత ఎత్తుకు తీసుకెళ్లినందుకు దర్శకుడికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఒక హీరోని మాత్రమే కాకుండా మొత్తం కథలోని పాత్రలన్నింటినీ బలంగా నిలబెట్టడం దర్శకుడి విజయమని ఆయన సందేశం ద్వారా స్పష్టమైంది. సాధారణంగా అభిమానుల మధ్య పోలికలు, ఫ్యాన్ వార్స్ ఎక్కువగా కన్పిస్తాయి. కానీ ఒక స్టార్ హీరో మరో స్టార్ హీరో పనితీరును ఇంత ఓపెన్ గా ప్రశంసించడం అరుదుగా జరుగుతుంది. అందుకే అల్లు అర్జున్ పోస్ట్ ఇప్పుడు వైరల్ గా మారింది.

వివాదాస్పద సన్నివేశాలు తొలగించాం

పెద్ది డైరెక్టర్ బుచ్చిబాబు వెల్లడి

'పెద్ది'లో వివాదాస్పదమైన సన్నివేశాలను తొలగించినట్లు దర్శకుడు బుచ్చిబాబు వెల్లడించారు. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకుపోతున్నప్పటికీ ఇందులోని కొన్ని సన్నివేశాలపై సోషల్ మీడియాలో విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇటీవల క్షమాపణలు చెప్పిన బుచ్చిబాబు ఆయా సన్నివేశాలను తొలగిస్తామని చెప్పారు. వాటిని తొలగించినట్లు తాజాగా తెలిపారు. ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీనిపై వివరణ ఇచ్చారు. 'చాలా మంది ఇలాంటి మంచి కథలో జాన్వీ కపూర్ ట్రాక్‌ను తప్పుగా అర్థం చేసుకున్నారు. సినిమాకు ఆ పాత్ర అనవసరమని కామెంట్ చేశారు. నా గత సినిమాతో (ఉప్పెన) పోలిస్తే 'పెద్ది' కథను నేను పూర్తి భిన్నంగా రాసుకున్నా. కొండల ప్రాంతంలో మారుమూల గ్రామం నుంచి వచ్చిన వ్యక్తి పెద్ది. మొదట అతడిలో మొరటుతనాన్ని చూపించి.. సినిమా చివరిలో దాన్ని సరిదిద్దాలని భావించాను. అతడు పెరిగిన వాతావరణం వల్ల అలా ఉన్నాడని.. అతడు మారడానికి అమ్మాయి ప్రేమ కూడా ఓ కారణం కావాలని ఆమె పాత్రను రాశాను. అయితే, స్క్రీన్‌ప్లేలో కొన్ని సన్నివేశాలు అపార్థానికి దారితీశాయి. దీంతో అందరూ ఆ పాత్రను తప్పుగా అర్థం చేసుకున్నారు. విడుదల అనంతరం వచ్చిన విమర్శలను మేం పరిగణనలోకి తీసుకున్నాం. ఆ సన్నివేశాలను గుర్తించి సినిమా నుంచి తొలగించాం అని బుచ్చిబాబు వివరించారు. స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాలో పెద్దిగా రామ్ చరణ్ తన నటనతో మెప్పించారు. ఆయనకు జోడీగా జాన్వీకపూర్ అచ్చియమ్మ పాత్రలో కనిపించారు. ఆమె పాత్రను గ్లామర్‌కే పరిమితం చేశారని పరిచయ సన్నివేశాల్లోనూ ఆమెను చూపిన విధానంపై విమర్శలు వచ్చాయి. ఈ వివాదం పక్కన పెడితే జూన్ 4న విడుదలైన ఈ చిత్రం ఇప్పటి వరకూ రూ.315 కోట్లు రాబట్టింది. అయితే, ఈ సినిమాలో జాన్వీ కపూర్ సీన్స్ తో పాటు సెకండాఫ్ లో కొన్ని పాత్రల ఎండింగ్ సరిగా లేదని కొద్దీ రోజులుగా విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రేక్షకుల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా చిత్ర బృందం ఈ సినిమాలో కొన్ని కీలక మార్పులు చేయబోతున్నారు. తాజా సమాచారం ప్రకారం.. 'పెద్ది' సినిమా లెంత్, అలాగే కొన్ని సీన్స్ విషయంలో వస్తున్న మిశ్రమ స్పందనను దృష్టిలో ఉంచుకుని మేకర్స్ కొన్ని సీన్లను డిలీట్ చేసి, మరికొన్ని కొత్త సీన్లను జత చేయాలని నిర్ణయించారు.

కింగ్ నారార్జున వందో మూవీ

సైలెంట్‌గా షూటింగ్ పూర్తి చేస్తున్న చిత్ర బృందం

టాలీవుడ్ కింగ్ నాగార్జున నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. 'కింగ్ 100', 'లాటరీ కింగ్' అనే వర్కింగ్ టైటిల్స్‌తో ప్రచారంలో ఉన్న ఈ మైల్‌స్టోన్ చిత్రానికి రా.కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ సైలెంట్‌గా దూసుకుపోతోంది. అంతేకాదు.. షూటింగ్ దాదాపుగా చివరి దశకు చేరుకున్నట్టుగా టాక్. త్వరలోనే చిత్రీకరణ మొత్తాన్ని పూర్తి చేసి, పోస్ట్ ప్రొడక్షన్ పనుల పై ఫోకస్ చేసేందుకు చిత్ర యూనిట్ ఎ÷-లాన్ చేస్తోందట. మరోవైపు మ్యూజిక్ వర్క్ కూడా శరవేగంగా జరుగుతోందట. వచ్చే నెలలోనే ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసే ఆలోచనలో కూడా ఉన్నారట. అంతేకాదు.. అన్ని అనుకున్నట్టుగా జరిగితే ఈ ల్యాండ్‌మార్క్ మూవీని 2026 దసరా పండుగ కానుకగా థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట. కానీ, ఇప్పటి వరకు అఫీషియల్ అనౌన్స్మెంట్ మాత్రం రాలేదు. అసలు ఈ సినిమా టైటిల్ ఏంటి? నాగార్జున లుక్ ఎలా ఉంటుంది? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు అభిమానులు. కానీ, కింగ్ ఈసారి అదిరిపోయే సర్ప్రైజ్ ఇచ్చే ఆలోచనలో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ చిత్రంలో నాగార్జునకు జోడీగా సీనియర్ స్టార్ హీరోయిన్ టబు కీలక పాత్ర పోషిస్తుండగా.. యాక్షన్, డ్రామా, ఎమోషన్స్ కలిపి తెరకెక్కిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు టైటిల్ టీజర్‌ను మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేసే ఛాన్స్ ఉంది. మరి కింగ్ 100తో నాగార్జున ఎలా ఎ÷-లాన్ చేస్తున్నాడో చూడాలి.

విడుదలకు రెడీ అవుతున్న అఖిల్ లెనిన్

అక్కినేని యువ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ అండ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ 'లెనిన్'. 'వినరో భాగ్యము విష్ణుకథ' ఫేమ్ మురళి కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు మనం ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ ఊరమాస్ గ్రామీణ ప్రేమకథా చిత్రం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతోంది. టీజర్, సాంగ్స్ రిలీజ్ అయ్యాక ఈ సినిమాపై ట్రేడ్ వర్గాల్లో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ప్రీ-రిలీజ్ థియేట్రికల్ బిజినెస్ సర్కిల్స్‌లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ బిజినెస్ క్లోజ్ అయినట్లు టాక్. రాయలసీమ మినహాయించి మిగిలిన ఆంధ్ర రీజియన్ థియేట్రికల్ హక్కులు దాదాపు రూ. 9 కోట్ల రేషియోలో క్లోజ్ అయింది. అఖిల్ గత చిత్రం ఏజెంట్ బిగ్గెస్ట్ డిజాస్టరా అయినా కూడా 'లెనిన్' స్క్రిప్ట్ మరియు ప్రోమోస్ లోని మాస్ అప్పీల్ చూసి బయ్యర్లు ఈ స్థాయి మొత్తాన్ని పెట్టడానికి ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో అఖిల్ సరికొత్త రఫ్ అండ్ రస్టిక్ లుక్‌లో కనిపిస్తుండగా, ఆయనకు జోడీగా క్రేజీ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే నటిస్తోంది. థమన్ అందిస్తున్న మ్యూజిక్ సినిమాకు పెద్ద ప్లస్ కానుంది. ఈ సినిమాతో అఖిల్ బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కంబ్యాక్ ఇవ్వడం ఖాయమని అక్కినేని అభిమానులు నమ్మకంగా ఉన్నారు. ఆంధ్ర ఏరియాలోనే 9 కోట్ల రేషియోలో బిజినెస్ కదా రాయలసీమ మంచి రేట్ వచ్చే అవకాశం ఉంది. ఇక నైజాంలో అన్నపూర్ణ సొంత డిస్ట్రిబ్యూషన్ పైనే రిలీజ్ చేసే అవకాశం ఉంది.

దేశ విభజన ఆధారంగా .. బట్వారా 1947

బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా చిత్రం నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఇప్పటివరకు 'లాహోర్ 1947' అనే వర్కింగ్ టైటిల్‌తో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా పేరును అధికారికంగా 'బట్వారా 1947' గా మారుస్తూ చిత్రబృందం సరికొత్త మోషన్ పోస్టర్‌ను విడుదల చేసింది. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే ఈ భావోద్వేగభరితమైన చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా 2026, ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను నిర్మిస్తుండటం విశేషం.

పెంపుడు కుక్కను మట్టుపెట్టిన దుర్మార్గుడుకన్నీరు పెట్టుకున్న నటి మంజరి ఫడ్నిస్

తన అపార్ట్‌మెంట్‌లో ఉండే ఓ కుక్కను విచక్షణారహితంగా కొట్టి చంపేశారంటూ నటి మంజరి ఫడ్నిస్ ఆవేదన వ్యక్తంచేశారు. 2019లో తమ సొసైటీలో గుర్తుతెలియని వ్యక్తులు ఓ కుక్కని వదిలివెళ్లారని అప్పటినుంచి దాన్ని 'మైకీ' అని పేరుతో తామే పెంచుకుంటున్నట్లు తెలిపారు. కొన్ని రోజుల నుంచి అది కనిపించకపోవడంతో పోస్టర్లు కూడా వేసి వెతికామని.. ఈ క్రమంలో సొసైటీకి చెందిన ఓ వ్యక్తి అత్యంత కిరాతకంగా దాన్ని కొట్టి చంపేశారని ఆరోపించారు. భవిష్యత్తులో ఇలా ఎవరూ జంతుహింసకు పాల్పడకుండా కఠినమైన చట్టాలు తీసుకురావాలని మంజరి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఆమె విలపిస్తూ మాట్లాడుతున్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. భూమి పెడ్నేకర్‌తో పాటు మరికొందరు దీనిపై స్పందించారు.కనిపించారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL) 9866330400 prajaveekshanam@gmail.com